@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
AP EDITION
# మీ వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక
విజయవాడ
ఆదివారం 7 సెప్టెంబర్ 2025
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

మీ వార్త తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



# గంగమ్మ ఒడికి గణనాథుడు

ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం
ఘనంగా ముగిసిన ఖైరతాబాద్ గణపతి నిమజ్జన కార్యక్రమం
హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు
భారీ క్రేన్ సహాయంతో విగ్రహ నిమజ్జనం
భక్తజన సంద్రంగా మారిన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు
గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన వీధులు

2





## మోదీ గొప్పే.. కానీ పనులే నచ్చడం లేదు

- " నేనెప్పుడూ మోదీతో స్నేహంగా ఉంటా
- మోదీ గొప్ప ప్రధానమంత్రి. కానీ, ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు
- భారత్‌తో మాకు ప్రత్యేక బంధం ఉంది.. ఆందోళన ఏమీ లేదు
- రెండు దేశాలు కొన్ని సందర్భాల్లో మాత్రమే విభేదించాయి"




## భూటాన్‌లో ఆదానీ పెట్టుబడి

- 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు కీలకమైన ఒప్పందం
- ఈ రెండు కంపెనీలు సుమారు రూ. 6 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి.
- భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్గే, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సమక్షంలో ఒప్పంద సంతకాలు

# ఇకపై చదువుతో పాటే విదేశీ భాషల్లో శిక్షణ

- సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తున్నాం
- 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం
- అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు
- విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్



**అమరావతి**

సీడాప్ శిక్షణతో జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశమని జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువత తెలిపారు. - మిగతా3లో



## 115 మంది డాక్టర్లకు గోల్డ్ మెడల్స్

- మరో 41 మందికి సిల్వర్ మెడల్స్
- 9న ఎన్టీఆర్ యూనివర్శిటీ స్నాతకోత్సవం
- అదేరోజు విద్యార్థులకు మెడల్స్‌ను ప్రదానం చేయనున్న గవర్నర్ నజీర్

**అమరావతి**

విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 27, 28వ స్నాతకోత్సవం ఈ నెల 9న నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 115 మంది డాక్టర్లకు గోల్డ్ మెడల్స్, మరో 41 మందికి సిల్వర్ మెడల్స్‌ను యూనివర్శిటీ కులపతిఈ హెూదాలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డులను అందజేయనున్నారు. ఇందుకు సంబంధించి - మిగతా3లో



## ట్రంప్ వ్యాఖ్యలను అభినందిస్తున్నా

- సుంకాల వివాదాల నడుమ : ట్రంప్ కామెంట్స్‌పై ప్రధాని మోదీ
- "ఇరు దేశాల సంబంధాలపై అధ్యక్షుడు ట్రంప్ భావాలు, సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నా
- భారత్, అమెరికా మంచి భవిష్యత్తు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి
- దీనికి కొన్ని గంటల ముందు భారత్‌తో సంబంధాలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.
- ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోదీ హాజరైన సంగతి తెలిసిందే.

# రైతులంటే అంత చిన్న చూపేంటి?



- ఈనెల 9న వైఎస్సార్‌సీపీ 'అన్నదాత పోరు'
- ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు
- 'రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోంది
- రైతులు యూరియా అడిగితే బొక్కలో తోస్తానంటూ సీఎం మాట్లాడతారా?
- రైతులను బెదిరించటం, తొక్కుతాం, నారతీస్తాం అంటారా?
- ఈ ప్రభుత్వ మెడలు వంచేంత వరకు వైఎస్సార్‌సీపీ పార్టీ వెనుకడుగు వేయదు.

**తాడేపల్లి**

ఏపీలో చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యం కారణంగా రైతులకు యూరియా కొరత, రైతాంగ సమస్యలపై వైఎస్సార్‌సీపీ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఈనెల 9న వైఎస్సార్‌సీపీ 'అన్నదాత పోరు' కార్యక్రమం చేపట్టనుంది. ఇందులో భాగంగా ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపట్టాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా 'అన్నదాత - మిగతా3లో



## ఎంపీ మిథున్‌రెడ్డికి మధ్యంతర బెయిల్

**అమరావతి**

వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఈనెల 9న జరుగుతున్న దృష్ట్యా ఎన్నికల్లో ఓటేసేందుకు అనుమతిస్తూ ఏసీబీ కోర్టు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరిగి 11వ తేదీన సరెండర్ కావాలని ఆయన్ను కోర్టు ఆదేశించింది. అక్రమ మద్యం కుంభకోణం కేసులో సిట్ ఆయన్ను జూలై 19న అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి

- మున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ
- "2014-19 మధ్య సీఎం చంద్రబాబు 7లక్షల టిడ్కో గృహాలకు అనుమతించగా... అందులో 5లక్షల గృహాలకు పరిపాలనా అనుమతి తీసుకొని 4.74లక్షల గృహాల పనులు ప్రారంభించాం
- ఆ తర్వాత 2019లో వచ్చిన ప్రభుత్వం 2.61లక్షల గృహాలు చాలని కుదించింది
- గత ప్రభుత్వం ఖాళీ ఖజానా అప్పగించింది
- రూ.10లక్షల కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది



**కర్నూలు**

రాష్ట్రంలోని 163 టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి రానున్నాయని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. కర్నూలు శివారులోని టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "2014-19 మధ్య సీఎం చంద్రబాబు 7లక్షల టిడ్కో గృహాలకు అనుమతించగా... అందులో 5లక్షల గృహాలకు పరిపాలనా అనుమతి తీసుకొని 4.74లక్షల గృహాల పనులు ప్రారంభించాం. ఆ తర్వాత 2019లో వచ్చిన ప్రభుత్వం 2.61లక్షల గృహాలు చాలని కుదించింది. గత ప్రభుత్వం ఖాళీ ఖజానా అప్పగించింది. రూ.10లక్షల కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ప్రజల నుంచి వచ్చే పన్నులు అప్పులు తీర్చడానికే సరిపోతున్నాయి. - మిగతా3లో

# గంగమ్మ ఒడికి గణనాథుడు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరానికే తలమానికమైన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన జయజయధ్వానాల నడుమ హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ నుంచి కదిలిన గణనాథుడి శోభాయాత్ర, మధ్యాహ్నం 12 గంటల సమయానికి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. ఈ యాత్ర కోసం విజయవాడ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ వాహనాన్ని వినియోగించారు. దారి పొడవునా చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి నీరాజనాలు పలికారు. మహాగణపతిని కడసారి చూసేందుకు జనం పోటెత్తడంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ పరిసరాలు పూర్తిగా కిక్కిరిసిపోయాయి. అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఖైరతాబాద్ ఉత్సవ సమితి సభ్యులు స్వామివారికి తుది పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, భారీ క్రేన్ సాయంతో లంబోదరుణ్ణి నెమ్మదిగా హుస్సేన్ సాగర్‌లోకి నిమజ్జనం చేశారు. దీంతో ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన పర్వం ప్రశాంతంగా ముగిసింది. శోభాయాత్ర ఉదయం 6:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, శుక్రవారం రాత్రి భక్తుల భారీ రద్దీ కారణంగా వెల్డింగ్ పనులు ఆలస్యమవడంతో గంట విళంబంగా 7:44 గంటలకు బయలుదేరింది. "గణపతి బప్పా మోరియా" నినాదాలు, డప్పు చప్పుళ్లు, సాంప్రదాయ నృత్యాలతో శోభాయాత్ర ఉత్సాహకర వాతావరణంలో సాగింది. రోడ్ల వెంట, ఇళ్ల పైకప్పులపై భక్తులు ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ సంబరాలు చేసుకున్నారు. అయితే అనుకున్న సమయానికే నిమజ్జనం పూర్తి చేసేందుకు వేగంగా యాత్రను కొనసాగించారు. శోభాయాత్ర 2.5 కిలోమీటర్ల దూరంలో హుస్సేన్ సాగర్‌లోని నిమజ్జన పాయింట్‌కు మధ్యాహ్నం 1 గంటలకు చేరుకుంది. ఒకటిన్నరకల్లా నిమజ్జనంపూర్తి అయింది. ఈ ఏడాది ఖైరతాబాద్ గణేశ విగ్రహం సహజ మట్టి, సేంద్రీయ రంగులు, గడ్డి ఊకతో రూపొందించారు. ట్యాంక్ బండ్ పై మొత్తం 134 స్టాటిక్ క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు నిమజ్జన ప్రక్రియ కోసం ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్‌లో సుమారు 50,000 విగ్రహాలు నిమజ్జనం కానున్నాయి, ఈ ప్రక్రియ 40 గంటలపాటు కొనసాగుతుందని అధికారులు అంచనా వేశారు. హుస్సేన్ సాగర్‌తో పాటు 20 ప్రధాన సరస్సులు, 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం జరిగేలా ఉఊఓఅ ఏర్పాట్లు చేసింది, దీనివల్ల సహజ జలవనరులపై ఒత్తిడి తగ్గింది. ఖైరతాబాద్ బడా గణేశుని నిమజ్జన శోభాయాత్ర హైదరాబాద్‌లో భక్తి, సాంస్కృతిక సంబరాలకు ప్రతీకగా నిలిచింది. లక్షలాది భక్తులు, భారీ భద్రత, పర్యావరణ హిత ఏర్పాట్లతో ఈ ఉత్సవం దేశవ్యాప్తంగా ఆదర్శనీయంగా మారింది. ఈ శోభాయాత్ర హైదరాబాద్ యొక్క సామాజిక, సాంస్కృతిక ఐక్యతను ప్రతిబింబిస్తూ, భక్తులకు మరపురాని అనుభవాన్ని అందించింది.



**శోభాయామానం..శోభాయాత్ర**

హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ గణేష్ మండపంలో ఈ ఏడాది 69 అడుగుల ఎత్తున్న బడా గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేసే శోభాయాత్ర ఘనంగా సాగుతోంది. గణేష్ చతుర్థి ఉత్సవాలు ఆగస్టు 27న ప్రారంభమైన నేపథ్యంలో, 11 రోజుల పాటు జరిగిన పూజల అనంతరం సెప్టెంబర్ 6న నిమజ్జనం జరుగుతోంది. ఈ శోభాయాత్రలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటున్నారు, భక్తి భావంతో 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు.ఖైరతాబాద్ బడా గణేష్ మండపం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర... ఓల్డ్ పీఎస్ సైఫాబాద్, ఇక్బాల్ మినార్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, అంబేద్కర్ విగ్రహం మీదుగా ట్యాంక్‌బండ్ వరకు సాగుతుంది. అక్కడి నుంచి నెక్లెస్ రోడ్, పీవీ మార్గ్ మీదుగా హుస్సేన్ సాగర్ సరస్సులో విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. భారీ క్రేన్లు, ట్రాలీల సాయంతో విగ్రహాన్ని తరలిస్తున్నారు. ఈ ఏడాది గణేష్ విగ్రహం 'శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి'గా రూపుదిద్దుకున్నది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ , పోలీసు శాఖలు ఈ ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేశాయి. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు, జాయింట్ కంట్రోల్ సెంటర్లతో భద్రతా చర్యలు చేపట్టారు. భారీగా పోలీసు బలగాలను మోహరించారు. వర్షాల కారణంగా విద్యుత్ భద్రత, బారికేడింగ్, వాలంటీర్ల నియామకం వంటి జాగ్రత్తలు తీసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారు.హైదరాబాద్‌లో మొదలైన ఖైరతాబాద్ వినాయకుడు శోభాయాత్ర... కన్నుల పండుగగా సాగుతున్న గణనాథుడు ఊరేగింపు... మహా అద్భుతం శోభాయాత్రకు సంబంధించి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉన్నాయి. హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల ఖైరతాబాద్ గణేష్ మండపాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ వంటి ప్రాంతాల్లో క్రేన్లు, బారికేడ్లు సిద్ధం చేశారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు ఈ శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహించాలని పోలీసులు సూచనలు జారీ చేశారు.ఖైరతాబాద్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర దేశవ్యాప్తంగా ఫేమస్. 71 ఏళ్ల చరిత్ర కలిగిన ఖైరతాబాద్ వినాయకుడ్ని లక్షల మంది భక్తులు బడా గణపతిని దర్శించుకున్నారు. బడా గణేశుడిని నిమజ్జనం కోసం విజయవాడ నుండి భారీ టస్కర్ ను తీసుకు వచ్చారు. బడా గణేషుడి నిమజ్జన శోభాయాత్ర కోసం నగరవాసులతో పాటుగా.. రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు పాల్గొంటున్నారు. అన్ని చోట్లా లడ్డూల వేలం వేయడం సంప్రదాయం. అయితే ఖైరతాబాద్ గణేషుడి లడ్డూను మాత్రం నిర్వాహకులు వేలం వేయరు. నిమజ్జనానికి తరలించే ముందే.. భక్తులకు పంపిణీ చేశారు.

# మోదీ గొప్పే.. కానీ పనులే నచ్చడం లేదు

భారత్‌తో సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను కోల్పోయామని వ్యాఖ్యానించిన ఆయన.. తాజాగా నాలుక మడతేసేశారు. నిజంగా అలాంటిదేమీ జరగలేదని భావిస్తున్నానని అంటూ ట్రంప్ గత వ్యాఖ్యలను తిరస్కరించారు. స్థానిక కాలమానం ప్రకారం.. శుక్రవారం రక్షణశాఖ పేరును యుద్ధశాఖగా మారుస్తూ అధికారిక ఉత్తర్వులపై ఆయన సంతకాలు చేశారు. ఆ సమయంలో ఆయన మాట్లాడుతూ.. "నేనెప్పుడూ మోదీతో స్నేహంగా ఉంటా. మోదీ గొప్ప ప్రధానమంత్రి. కానీ, ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు. భారత్‌తో మాకు ప్రత్యేక బంధం ఉంది.. ఆందోళన ఏమీ లేదు. రెండు దేశాలు కొన్ని సందర్భాల్లో మాత్రమే విభేదించాయి" అని ట్రంప్ అన్నారు.



భారత్ రష్యా నుండి భారీగా చమురు కొనుగోలు చేస్తుండటం నన్ను నిరాశపరిచింది. నేను వారికి ఇది తెలియజేశాను అని అన్నారు. ఈ క్రమంలోనే అమెరికా భారత్‌పై 50 శాతం టారిఫ్ విధించినట్లు ట్రంప్ తెలిపారు. అయినా కూడా ప్రధాని మోదీతో తన సంబంధాలు మంచి స్థాయిలో ఉన్నాయన్నారు. ఇదిలా ఉంటే.. చైనా టియాంజిన్‌లో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఆుఙూ%) సమావేశంలో భారత్, రష్యా, చైనా అధినేతలు కలిసికట్టుగా కనిపించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో "భారత్, రష్యాలను చైనాకు కోల్పోయాం" అని వ్యాఖ్యానించారు. ఆ వెంటనే ట్రంప్ సీనియర్ కౌన్సిలర్ పీటర్ నవారో భారత్‌పై విమర్శలు చేశారు. రష్యా చమురు కొనుగోలుతో లాభాలు పొందుతున్నదని, భారత టారిఫ్‌లు అమెరికన్ ఉద్యోగాలను కోల్పోయేలా చేస్తున్నాయని ఆరోపించారు. ఇంకోవైపు.. అమెరికా వైట్‌హౌస్ ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెట్ కూడా భారత్ రష్యా చమురు కొనుగోలుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇది ప్రజాస్వామ్య సంబంధిత అంశమని భావిస్తున్నాం. త్వరలో సానుకూల పరిణామాలు కనిపిస్తాయని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. అయితే.. తాజాగా తన వ్యాఖ్యలను ట్రంపే తోసిపుచ్చడం గమనార్హం. ఇదిలా ఉంటే.. భారత ప్రభుత్వం ట్రంప్ వ్యాఖ్యలపై నేరుగా స్పందించడం లేదు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలోనూ వెనకడుగు వేయడం లేదు. అదే సమయంలో అమెరికాతో వాణిజ్య అంశాలపై భారత్ చర్చలు కొనసాగిస్తోందని స్పష్టం చేసింది. భారత్-రష్యా సంబంధాలను మూడో దేశ దృక్పథంలో చూడకూడదని భారత ప్రభుత్వం అంటోంది.

**ఆ యుద్ధం ఆపడం ఈజీ అనుకున్నా కానీ.. ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు**

'అధికారంలోకి వచ్చే ఒక్క రోజులోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేస్తా' - అధ్యక్ష ఎన్నికల సమయంలో డొనాల్డ్ ట్రంప్ పదే పదే చెప్పిన మాట ఇది. అయితే, ఆ హామీని తాను నెరవేర్చలేకపోతున్నానని ట్రంప్ తాజాగా అంగీకరించారు. ఆ యుద్ధం ఆపడం చాలా ఈజీ అనుకున్నానని, కానీ, తన హయాంలో చూసిన అత్యంత క్లిష్టమైన ఘర్షణ ఇదేనని వ్యాఖ్యానించారు. అమెరికా కాంగ్రెస్ సభ్యులకు ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఏడు సుదీర్ఘ యుద్ధాలను తాను ఆపానని మరోసారి చాటింపు వేసుకున్నారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని మాత్రం ఆపలేకపోయానని తెలిపారు. "గత ఏడు నెలల కాలంలో నేను చేసినంతగా ఎవరూ చేయలేదు. ఏడు యుద్ధాలను ఆపా. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఓ ఘర్షణ ముగియడం అసాధ్యమని అంతా అనుకున్నారు. కానీ, నేను వెళ్లి రెండు గంటల్లో దాన్ని ముగించా. 35-37 ఏళ్లుగా జరుగుతున్న యుద్ధాలను కూడా ఆపా. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నాకు ఉన్న స్నేహబంధం కారణంగా మాస్కో-కీవ్ యుద్ధాన్ని ముగించడం చాలా సులువైన పని అని భావించా. కానీ, అది అంత ఈజీ కాదు. ఆ రెండు దేశాల మధ్య ఘర్షణను ఆపడం అత్యంత కష్టతరంగా మారింది" అని ట్రంప్ వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కోసం ట్రంప్ గత కొంతకాలంగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇటీవల అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ భేటీ అయ్యారు. ఆ చర్చలు ఫలప్రదమైనట్లు ట్రంప్ చెబుతున్నప్పటికీ.. కాల్పుల విరమణకు అధికారిక ఒప్పందం మాత్రం జరగలేదు.

# సరిహద్దు వెంబడి వారి చొరబాటు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి

**ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.



## భూటాన్‌లో ఆదానీ పెట్టుబడి



**న్యూఢిల్లీ :** అదానీ పవర్, యుటిలిటీ డ్రక్ గ్రీన్ పవర్ కంపెనీలు కలిసి సంయుక్తంగా భూటాన్‌లో 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు శనివారం కీలకమైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ రెండు కంపెనీలు సుమారు రూ. 6 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం అదానీ పవర్, డ్రక్ గ్రీన్ పవర్ కార్ప్ లిమిటెడ్ బూట్ (బిల్డ్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) మోడల్‌లో వాంగ్చు నదిలో గరిష్ఠ స్థాయి జలవిద్యుత్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాయి. ఈమేరకు భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్గే, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సమక్షంలో ఒప్పంద సంతకాలు జరిగినట్లు అదానీ కంపెనీ కీలక ప్రకటన చేసింది. వాంగ్చు ప్రాజెక్టులో విద్యుత్ ప్లాంట్, సంబంధిత మౌలిక సదుపాయాల ఏర్పాటుకు దాదాపు రూ.6,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. ప్రాజెక్టు నివేదిక ఇప్పటికే పూర్తవడంతో, 2026 ప్రథమార్ధం నాటికి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. భూమి పూజ చేసిన ఐదు సంవత్సరాలలోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు."వాంగ్చు జలవిద్యుత్ ప్రాజెక్ట్ భూటాన్ గరిష్ఠ శీతాకాల డిమాండ్‌ను చాలావరకు తీరుస్తుంది, ఆ సమయంలో జల విద్యుత్ ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. వేసవి నెలల్లో, ఇది భారతదేశానికి విద్యుత్‌ను ఎగుమతి చేస్తుంది" అని అదానీ పవర్ ఆమా ఞ ఖ్యాలియా అన్నారు. భూటాన్‌లో 5,000 మెగావాట్ల జలవిద్యుత్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి అదానీ గ్రూప్, డిజిపిసి మధ్య మే 2025లో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం చేపట్టనున్న మొదటి జలవిద్యుత్ ప్రాజెక్టు ఇది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భవిష్యత్ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూప్, ఆఔఖఅ మరిన్ని చర్చలు జరపనున్నారు. అదానీ పవర్ భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారు.ఆఔఖఅ భూటాన్ ఏకైక ఉత్పాదక సంస్థ, ప్రస్తుత ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో 2,500 ఓవి కంటే కొంచం ఎక్కువగా ఉంది. 2040 నాటికి 25,000 ఓవి ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే భూటాన్ ఆకాంక్షలతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. భూటాన్ రాయల్ గవర్నమెంట్, వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ ఓ ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ వాటాదారులు. భూటాన్ జల విద్యుత్ వనరులను అభివృద్ధి చేయడంలో ప్రధాన పాత్ర పోషించడానికి 2008లో స్థాపించబడిన ఇది ఇటీవల జల విద్యుత్తును దాటి సౌర వనరులను కూడా ఉపయోగించుకునే దిశగా విస్తరించింది.

## ట్రంప్ వ్యాఖ్యలను అభినందిస్తున్నా

**న్యూఢిల్లీ :** భారత్‌పై సుంకాలు విధించిన కొన్ని రోజుల్లోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారినట్టు కనిపిస్తోంది. భారతదేశంపై సుంకాలు విధించిన తర్వాత, ఆయన ప్రధాని మోదీని తన మంచి స్నేహితుడు అని పిలుస్తున్నారు. మరోవైపు, ఆయనను ప్రశంసించే ఏ అవకాశాన్ని కూడా ఆయన వదులుకోవడం లేదు. ఇంతలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు ట్రంప్ ప్రశంసలకు ప్రతిస్పందించారు. భారత్-అమెరికా సంబంధాలపై ట్రంప్ చేసిన సానుకూల ప్రకటనలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ట్రంప్ భావాలను తాను ఎంతో గౌరవిస్తానని, ఆయనకు పూర్తిగా మద్దతు ఇస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు.అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావాలను, మా సంబంధాలపై ఆయన సానుకూల అంచనాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నా మని, పూర్తిగా మద్దతు ఇస్తున్నామని ఆయన అన్నారు. భారతదేశం-అమెరికా చాలా సానుకూల, దార్శనిక, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర, ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. వైట్ హౌస్ లోని తన ఓవల్ కార్యాలయంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, "నేను ఎల్లప్పుడూ భారత ప్రధాని నరేంద్ర మోదీకి స్నేహితుడిగానే ఉంటాను. ఆయన అద్భుతమైన గొప్ప ప్రధానమంత్రి, కానీ ప్రస్తుతం ఆయన చేస్తున్న పని నాకు నచ్చడం లేదు, కానీ భారతదేశం-అమెరికా మధ్య ప్రత్యేక సంబంధం ఉంది, ఆందోళన చెందడానికి ఏమీ లేదు. కొన్నిసార్లు అలాంటి క్షణాలు వస్తాయి." అని అన్నారు.అంతకుముందు, ట్రంప్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో భారత్-రష్యాను అత్యంత చీకటి చైనా చేతిలోకి వెళ్లిపోయామని అన్నారు. వారి భవిష్యత్తు దీర్ఘంగా, సంపన్నంగా ఉండాలని కోరుకుంటున్నాను. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా నాయకుడు జి జిన్‌పింగ్‌లతో ప్రధాని మోదీ ఉన్న పాత ఫోటోను కూడా ట్రంప్ పోస్ట్ చేశారు.జరిగిన ఎూ శిఖరాగ్ర సమావేశం నుండి ట్రంప్ వైఖరి మారడం ప్రారంభమైంది. కొన్నిసార్లు భారతదేశాన్ని కోల్పోయినందుకు ఆయన పశ్చాత్తాపడుతున్నట్లు సమాచారం. అదే సమయంలో, అతను సాధారణ సంభాషణలలో బెదిరింపులకు గురవుతున్నట్లు కనిపిస్తుంది. మొత్తంమీద, అమెరికా సుంకంపై భారతదేశం ఎటువంటి స్పందన తెలియజేయలేదు. దీంతో పాటు, రష్యా నుండి చమురు కొనుగోళ్లు కూడా కొనసాగుతున్నాయి. ట్రంప్ ఇప్పుడు భారతదేశాన్ని కోల్పోతామని భయపడటానికి ఇదే కారణం..!

**వాళ్లిద్దరూ మంచి మిత్రులే**

భారత్-అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధాలు బలంగా ఉన్నాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ, ఇరువురు అగ్రనేతల స్నేహబంధంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ జైశంకర్ ఈ విషయంపై స్పందించారు. "అమెరికాతో మన భాగస్వామ్యానికి ప్రధాని మోదీ ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధానికి ఎప్పుడూ మంచి వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయి" అని ఆయన తెలిపారు. అమెరికాతో చర్చలు నిరంతరం కొనసాగుతాయని, ప్రస్తుతానికి ఇంతకంటే ఎక్కువ చెప్పలేనని జైశంకర్ పేర్కొన్నారు.ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీని 'తన మిత్రుడు', 'గొప్ప ప్రధాని' అని ప్రశంసించారు. దీనికి ప్రధాని మోదీ కూడా సానుకూలంగా స్పందించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో పాటు ఇతర అంశాలను చూపుతూ, అమెరికా ఇటీవల భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. అమెరికా చర్యను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇది "అన్యాయమైనది, అహేతుకమైనది" అని వ్యాఖ్యానించింది.

## రెండు టెర్రర్ గ్రూపులకు మా దేశం నుంచే నిధులు

కెనడా దేశాన్ని వేదికగా చేసుకుని ఖలిస్తానీ ఉగ్రవాదులు భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు మన దేశం అనేక సందర్భాల్లో ఆరోపించింది. ఆ ఆరోపణలను కెనడా పలు సందర్భాల్లో తోసిపుచ్చింది. ఈ క్రమంలోనే కెనడా ప్రభుత్వం 'టెర్రర్ ఫైనాన్సింగ్' పై తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. రెండు ఖలిస్తానీ ఉగ్ర సంస్థలకు తమ దేశం నుంచే నిధులు అందాయని ఆ నివేదికలో తెలిపింది. ఆ రెండు ఉగ్ర గ్రూపులు 'బబ్బర్ ఖాల్సా ఇంటర్నేషనల్', 'ఇంటర్నేషనల్ సిఖ్ యూత్ ఫెడరేషన్' గా పేర్కొంది. '2025 అసెస్‌మెంట్ ఆఫ్ మనీలాండరింగ్ అండ్ టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ రిస్క్ ఇన్ కెనడా' పేరిట అక్కడి ప్రభుత్వం ఈ నివేదికను రూపొందించింది. 'రాజకీయ ప్రేరేపిత హింసాత్మక తీవ్రవాదం కేటగిరీలో ఉన్న హమాస్, హెజ్‌బొల్లా, ఖలిస్తానీ వంటి ఉగ్ర సంస్థలకు కెనడా నుంచే నిధులు సమకూరుతున్నట్లు అధికారులు గుర్తించారు. భారత్‌లోని పంజాబ్‌లో స్వతంత్ర దేశస్థాపన కోసం హింసాత్మక మార్గాలకు మద్దతు ఇచ్చే ఖలిస్తానీ ఉగ్రమూకలు కెనడా సహా అనేక దేశాల్లో నిధులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. వీటికి గతంలో కెనడాలో విస్తృతమైన నిధుల సేకరణ నెట్‌వర్క్ ఉండేది.

# మోడీతో లోకేశ్ భేటీలు.. కథ అదేనా?



**విజయవాడ :** ఢిల్లీ కేంద్రంగా ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఏపీ మంత్రి నారా లోకేష్ తరచూ ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నాలుగు నెలల వ్యవధిలోనే లోకేష్ రెండుసార్లు ప్రధాని మోదీని కలిశారు. అయితే ఒక సాధారణ రాష్ట్ర మంత్రికి ప్రధాని అపాయింట్మెంట్ ఇవ్వడం అనేది ఇక్కడ కీలక పాయింట్. రాష్ట్రాల ముఖ్యమంత్రులకే కలిసేందుకు ప్రధాని అపాయింట్మెంట్ లభించడం కష్టం. అటువంటిది మంత్రి నారా లోకేష్ కు అపాయింట్మెంట్ దక్కుతుండడం వెనుక ఏంటి కథ అనేది ప్రధాన చర్చగా నడుస్తోంది. అయితే లోకేష్ ప్రధానిని కలిసిన ప్రతిసారి రాష్ట్రం కోసమేనని ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియా సైతం రాష్ట్ర ప్రయోజనాలు, పెండింగ్ ప్రాజెక్టుల కోసమేనని చెబుతూ వస్తోంది. అయితే దాని వెనుక బిజెపి భారీ వ్యూహం ఉందని తెలుస్తోంది. గతంలో జరిగిన తప్పిదాన్ని తెలుగుదేశం పార్టీ సరి చేసుకునే ప్రయత్నం చేస్తోందని విశ్లేషకుల అభిప్రాయం.తెలుగుదేశం పార్టీ 2019 నుంచి 2024 మధ్య సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంది. 2019 ఎన్నికలకు ముందు ఎన్డీఏ నుంచి బయటకు వచ్చింది తెలుగుదేశం. అది పరోక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహాయపడింది. ఎప్పుడైతే చంద్రబాబు ఎన్డీఏ కు దూరమయ్యారు బిజెపికి పరోక్షంగా దగ్గరయ్యే ప్రయత్నం చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబుకు తీవ్ర నష్టం చేసింది. 2018 ఎన్నికలకు ముందు చంద్రబాబు అరెస్టు అయ్యారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఆ సమయంలో లోకేష్ పడిన తపన అంతా ఇంతా కాదు. ఢిల్లీలో రోజుల తరబడి ఉండిపోయి తండ్రి బెయిల్ కోసం ప్రయత్నించారు. ఆ సమయంలో హోం మంత్రిగా ఉన్న అమిత్ షా అపాయింట్మెంట్ కోసం తెగ ప్రయత్నం చేశారు. కానీ అపాయింట్మెంట్ దక్కలేదు. కానీ ఏడాది తిరిగేసరికి అదే లోకేష్ కు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇట్టే లభిస్తోంది.నాలుగు నెలల వ్యవధిలో మంత్రి నారా లోకేష్ ప్రధాని నరేంద్ర మోడీని కలవడం ఇది రెండోసారి. విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు.. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన సమయంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ.. లోకేష్ ను దగ్గరకు తీసుకున్నారు. ఢిల్లీకి ప్రత్యేకంగా ఆహ్వానించారు. దీంతో లోకేష్ ఈ ఏడాది మేలో కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు రెండు గంటలసేపు గడిపారు. తాజాగా మరోసారి ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు గంట సేపు సమావేశం అయ్యారు నారా లోకేష్. రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని.. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని లోకేష్ కోరినట్లు టిడిపి అనుకూల మీడియా రాసుకొచ్చింది. దానికే అయితే నారా లోకేష్ ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని కలవనక్కర్లేదన్నది ఒక అభిప్రాయం. ఎప్పటికీ సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తరచూ వెళ్లి కేంద్ర అధికారులకు కలుస్తున్నారు. కేంద్ర మంత్రులకు కలుస్తుండడంతో ఎప్పటికప్పుడు ఆ ప్రాజెక్టులకు మోక్షం కలుగుతోంది.ప్రధాని నరేంద్ర మోదీని మంత్రి నారా లోకేష్ తరచూ కలుస్తుండడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరు అవునన్నా కాదన్నా తెలుగుదేశం పార్టీకి భావి నాయకుడు నారా లోకేష్. గత అనుభవాల దృష్ట్యా బిజెపితో లాంగ్ ట్రావెల్ చేయాలని టిడిపి భావిస్తోంది. మరోవైపు జాతీయ రాజకీయ అవసరాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీని శాశ్వత మిత్రుడిగా చేసుకోవాలని చూస్తోంది. ఇలా రెండు పార్టీల పరస్పర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోడీని నారా లోకేష్ తరచూ కలుస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# చిత్తూరు నేతలకు లిక్కర్ లింక్



**తిరుపతి :** లిక్కర్ లింకులు మొత్తం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైసీపీ చుట్టూ తిరుగుతున్నాయి. రోజుకొకరు విచారణకు హాజరు కావడం?. ఒకరి తర్వాత ఒకరు అరెస్ట్ అవుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వైసీపీ శ్రేణుల్లో పెరిగిపోతుందంట. దీంతో నెక్స్ట్ ఎవరన్న చర్చ జిల్లాలో పొలిటికల్ సర్కిల్లో సాగుతోంది. అయితే అసలు లిక్కర్ కేసులో వీరికి సంబంధం ఉందా అని ఆశ్చర్యం కలిగేలా నేతలు అరెస్టు అవ్వడంతో ఇప్పుడు హాట్ టాపిక్ మారింది. ఆ క్రమంలో వైసిపి లోని కొందరు సీనియర్లు సైతం అసలు ఈ జిల్లాలో ఎవరెవరికి లింకులు ఉన్నాయి అని ఆరా తీస్తున్నారంట.. వైసీపీ హయాంలో రూ.3,500 కోట్ల లిక్కర్ స్కాం. ఏపీ లిక్కర్ స్కాం కేసులో సిట్ దూకుడు పెంచింది. రూ. 3500 కోట్లపైగా స్కాం జరిగినట్లు గుర్తించిన సిట్ అధికారుల దర్యాప్తులో పలువురు జైలుపాలవుతున్నారు. ఇప్పటికే ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణక్య, పైలా దిలీప్, బాలాజీ గోవిందప్ప ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. పోలీసుల కస్టడీలో విచారణ ఎదుర్కుంటున్నారు. వారితో పాటు మరో 39 వరకు సిట్ నిందితులుగా చేర్చింది. ఎన్నికల సమయంలో లిక్కర్ నిధులు పంచారని అభియోగాలు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు అరెస్టు అయ్యారు.వారిద్దరూ అరెస్టు తరువాత రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని సిట్ అరెస్టు చేసింది. ఇక చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లిక్కర్ కేసులో నిందితుడిగా ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో వచ్చిన ముడుపులను చంద్రగిరి సహా పలు నియోజకవర్గాలో ఎన్నికల సమయంలో పంచారని అభియోగాలను ఎదుర్కొంటున్నారు. అయితే ఈ కేసులో ఉన్న వారందరిలో చిత్తూరు జిల్లాకు చెందిన వారే ఎక్కవగా ఉండటం గమనార్హం. జిల్లాలకు చెందిన మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బాలాజీతో పాటు కిరణ్ కూమార్ రెడ్డి, సైఫ్ అహ్మద్‌లపై కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే అరెస్టు అయ్యి జైల్లో ఉన్న వీరందరినీ సిట్ విచారించింది. ఎప్పటికప్పుడు కొత్త పేర్లు వస్తుండటంతో వైసీపీలో కలవరం. ఇక అక్కడితే ఆగుతుందని జిల్లా నేతలు భావిస్తున్న తరుణంలో ఎప్పటికప్పుడు కొత్త పేర్లు బయట వస్తుండడంతో ఎప్పుడు ఏంఎమీ జరుగుతుందనే టెన్షన్ ఇటు నేతల్లోను కేడర్ నెలకొందట. ఇక తన వరకు ఇక కేసు రాదనుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి సైతం నెల క్రితం అయనకు సిట్ నోటీసులు ఇవ్వడంతో అనారోగ్య కారణాల వల్ల వాట్సాప్ లో పంపిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అయితే దానికి సంతృప్తి చెందని సిట్ అధికారులు నేరుగా నారాయణ స్వామి ఇంటికి వచ్చి అరుగంటల పాటు విచారణ జరిపారు. దాంతో ఇక మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన నారాయణస్వామి ఇక అరెస్టు అవుతారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే సిట్ విచారణలో మద్యం పాలసీ మార్పులో ఆయన పాత్ర , అన్ లైన్ ద్వారా మద్యం బుకింగ్ లు మార్చి మ్యాన్ వల్ చేయడం, ప్రభుత్వ మద్యం దుకాణాల ఏర్పాటు, డిజిటల్ చెల్లింపులు ఎందుకు చేయలేదు అన్న అంశాలపై వందకు పైగా ప్రశ్నలు అడగటంమే కాకుండా టెక్నికల్ టీమ్స్ ద్వారా అయన గాడ్జెట్స్ ను పరిశోధించారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో అయన వాంగ్మూలం రికార్డు చేసినట్లు తెలిసింది. అయితే అయన చాలా ప్రశ్నలకు అంతా పైవారు చెప్పమన్నట్లు చేశానని చెప్పుకొచ్చారంట. ఆ క్రమంలో మొత్తం వ్యవహారం సీరియస్ అయ్యింది. అయితే నారాయణస్వామి ఎవరిపేర్లు చెప్పాడరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు. ఇక నారాయణ స్వామిని విచారణతో మాత్రమే సరి పెట్టడంతో అందరూ ఉపిరి పీల్చుకున్నారు.. అయితే ఊహించని విధంగా చిత్తూరు వైసీపీ ఇన్చార్జి విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు రావడంతో విచారణ హాజరయ్యారు. వైసీపీ హయాంలో మద్యం డిపోల నుంచి షాపులకు తరలించేందుకు ఆయన కాంట్రాక్టు పొందారనే సమాచారం. పొరుగు రాష్ట్రాల్లో రవాణా చేసే ట్రాన్స్ పోర్ట్ కంపెనీలకు ఇస్తున్న మొత్తం కన్నా ఎక్కువకు ఈ కాంట్రాక్టు దక్కించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో చెవిరెడ్డి సూచనల మేరకు లిక్కర్ ముడుపుల్ని వైసీపీ అభ్యర్థులకు విజయానందరెడ్డి చేరవేసినట్లు సిట్ గుర్తించింది. వీటన్నింటిపై సుదీర్ఘంగా సిట్ అధికారులు ప్రశ్నించినట్లు టాక్ నడుస్తోంది. అలా జిల్లాలో నగరిలో రోజాకు ,తిరుపతి, కాళహస్తి, పూతలపట్టు, పీలేరు, జీడి నెల్లూరుకు అ నగదు చేరవేసినట్లు అనుమానిస్తున్నారంట. వీటిపై ఆయన మొదట తనకు ఏమీ తెలియదని, మద్యం సరఫరా కాంట్రాక్టు మాత్రమే చేశానని బుకాయించారంట. అయితే సిట్ అధికారులు చూపిన ఆధారాలతో గుట్టు విప్పక తప్పలేదంట. విజయానందరెడ్డిని సిట్ అధికారులు మరోసారి విచారణకు రావాలని చెప్పినట్లు సమాచారం. కీలక నేతల విచారణలతో వైసీపీ శ్రేణుల్లో టెన్షన్. చిత్తూరు జిల్లాలో వరుసగా వైసీపీ నేతలు సిట్ విచారణ హాజరవుతుండటంతో తర్వాత ఏం జరుగుతుందని టెన్షన్‌లో ఉన్నారట జిల్లా సీనియర్ నేతలు, క్యాడర్. జిల్లా సీనియర్ నేతల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు పార్టీ ప్రముఖులు సైతం అసలు కొన్ని విషయాలు తమకే తెలియని విధంగా ఉన్నాయంటూ ముక్కున వేలు వేసుకుంటున్నారట. ఆ క్రమంలో అసలు జిల్లాలో ఏం జరిగిందన్న విషయాన్ని కొందరు పార్టీ సీనియర్లు జిల్లా నేతల నుంచి పూర్తిస్థాయి సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఇక వీరితో పాటు తిరుపతి మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి సైతం లిక్కర్ స్కామ్‌లో భాగం ఉందంటూ టిడిపి నేత పట్టాభి చేసిన వ్యాఖ్యలు జిల్లా వైసీపీలో మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయంట. ఇక ఎన్నికల సమయంలో మద్యం డిపోల నుండి వేలాది మద్యం బాటిళ్లను జిల్లాలో పంపిణీ చేశారని, అలా పంపిణీ చేసిన వాటిలో నగరిలోనే అతిపెద్ద స్థాయిలో మద్యం డంప్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారని దానిని వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు కూటమి నేతలు. ఇలా రాష్ట్రంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్ గా చెబుతున్న కేసులో వరుసగాచిత్తూరు జిల్లాకు సంబంధించిన నేతలే చిక్కుకోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారట

# 18 నుంచి అసెంబ్లీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు సెప్టెంబర్ 18, 2025 నుంచి వెలగపూడిలోని అసెంబ్లీ హాలులో ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. సమావేశాలు 10 రోజుల పాటు జరిగే అవకాశం ఉంది. బీఏసీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారు. శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 18న ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుం డగా, శాసనమండలి సమావేశాలు అదే రోజు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. సమావేశాల వ్యవధిని ఉభయ సభలు విడివిడిగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశాల ద్వారా నిర్ణయిస్తారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సమావేశాల ఏర్పాట్ల గురించి ముందుగానే వివరాలు వెల్లడించారు. ఈ సమావేశాల్లో రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు, అమరావతి అభివృద్ధి, బనకచర్ల ప్రాజెక్ట్ వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా రాష్ట్రంలోని ముఖ్యమైన సమస్యలు , ప్రభుత్వ పథకాల పురోగతిని వివరించే అవకాశం ఉంది. పలు కీలక బిల్లులకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, మునుపటి ప్రభుత్వం నుంచి వచ్చిన సవాళ్లు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. సమావేశాలకు ముందు, సెప్టెంబర్ 14 మరియు 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేల కోసం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు ఈ సదస్సుకు హాజరవుతారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. మొదటి రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారు, ముగింపు రోజున గవర్నర్ కూడా పాల్గొంటారు. ఈ సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం కనిపించడం లేదు. జగన్ కు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోతే తాము వచ్చేది లేదని ఇప్పటికే తేల్చేశారు. అయితే వరుసగా అరవై రోజుల పాటు సభకు రాకపోతే అనర్హతా వేటు వేసే అధికారం సభకు ఉంది. ఈ దిశగా చర్యల గురించి ఆలోచిస్తామని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చెప్పారు. అందుకే ఈ అసెంబ్లీ సమావేశాలు హాట్ టాపిక్ గా మారనున్నాయి.గత సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి జగన్ సహా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అయితే ప్రసంగం ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే వారు గవర్నర్ ప్రసంగ పాఠాలు చించి వేస్తూ.. నినాదాలు చేస్తూ బయటకు వెళ్లిపోయారు. అధికారికంగా తాము సభకు హాజరైనట్లేనని..అందుకే అనర్హతా వేటు పడదని వారు భావించారు. అది గవర్నర్ ప్రసంగం అనేది బిజినెస్ డే కాదని.. అది లెక్కలోకి రాదని తర్వాత అసెంబ్లీ వర్గాలు చెప్పాయి.

## టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి

-మొదటిపేజీ తరువాయి

అయినప్పటికీ.. అపార అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తెరిపించాం. కర్నూలులో పదివేల టిడ్కో గృహాలతో చేపట్టిన టౌన్‌షిప్‌ను గత పాలకులు ఆపేశారు. రాష్ట్రం మొత్తం 163 టౌన్‌షిప్‌ల నిర్మాణం పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. కర్నూలు నగరంలో ఆక్రమణలకు గురైన పార్కు స్థలాలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. జగన్నాథ గట్టుపై ఉన్న హౌసింగ్ కాలనీని హౌసింగ్ డిపార్ట్‌మెంట్ వారు చూస్తున్నారు. త్వరలో వాటిపై కూడా నిర్ణయం ఉంటుంది" అని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ బి.నవ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యేల బొగ్గుల దస్తగిరి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రైతులంటే అంత చిన్న చూపేంటి?

-మొదటిపేజీ తరువాయి

పోరు' పోస్టర్‌ని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, నందిగం సురేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, టీజేఆర్ సుధాకర్ బాబు, రాయన భాగ్యలక్ష్మి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..'రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోంది. రైతులు యూరియా అడిగితే బొక్కలో తోస్తానంటూ సీఎం మాట్లాడతారా?. రైతులను బెదిరించటం, తొక్కుతాం, నారతీస్తాం అంటారా?. రైతులంటే అంత చిన్న చూపేంటి?. ఈ ప్రభుత్వ మెడలు వంచేంత వరకు వైఎస్సార్‌సీపీ పార్టీ వెనుకడుగు వేయదు. రైతులకు యూరియా సరఫరా చేసే వరకు పోరాటం చేస్తాం. ఈనెల 9న ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపడతాం. రాష్ట్రంలో ఇప్పటికి 60 శాతం సాగు కూడా కాలేదు. కానీ, ఎక్కడా యూరియా మాత్రం అందటం లేదు. యూరియాను టీడీపీ నేతలే బ్లాక్ మార్కెట్‌కు తరలించుకున్నారు. సమస్యను సృష్టించి, అందులో నుంచి దోపిడీ చేయటం టీడీపీ నేతలకు బాగా తెలుసు. రైతులకు విత్తనాలు, ఎరువులు ఏవీ అందటం లేదు. ఎరువుల కొరత లేదంటున్న చంద్రబాబుకు రైతుల క్యూలు కనపడటం లేదా?. కాళ్లు అరిగేలా తిరుగుతున్న రైతులు కనపడటం లేదా?. మిర్చి, పొగాకు, మామిడి రైతులు కష్టపడుతుంటే చంద్రబాబు చోద్యం చూశారు. వైఎస్ జగన్ వెళ్తే హడావుడిగా కేంద్రానికి లేఖలు రాశారు. ఉల్లికి ధర లేదని వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్తే మళ్ళీ హడావుడి చేశారు. ఇదేమైనా నియంతృత్వ పాలనా?. యూరియా అడిగితే బెదిరించే సీఎంని ఇప్పుడే చూస్తున్నాం' అని వ్యాఖ్యలు చేశారు.

## 115 మంది డాక్టర్లకు గోల్డ్ మెడల్స్

-మొదటిపేజీ తరువాయి

విశ్వవిద్యాలయ విసి డాక్టర్ పి. చంద్రశేఖర్ శనివారం డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. కోవిడ్ వల్ల 2021 వ బ్యాచ్ కి చెందిన 27 వ, 2022 వ బ్యాచ్ కి చెందిన 28 వ స్నాతకోత్సవం నిర్వహించలేదన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ న తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఉదయం 11.30 నిమిషాలకు 27 వ మరియు 28 వ స్నాతకోత్సవాలు రాష్ట్ర గవర్నర్ విశ్వ విద్యాలయ కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. యూనివర్శిటీ ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ కోసం ముగ్గురు పేర్లతో గవర్నర్ కు పంపించగా డిల్లీలోని నేషనల్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ %-% చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. ఓపీ యాదవ కు గౌరవ డాక్టరేట్ డిగ్రీ కి ఎంపిక చేశారన్నారు. 27 వ స్నాతకోత్సవానికి 53 మంది విద్యార్థులకు, 28 వ స్నాతకోత్సవానికి 67 మంది విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందించనున్నార న్నారు. వచ్చే ఏడాది నుంచి రెగ్యులర్ గా స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనివర్శిటీలో రీసెర్చ్ యాక్టివిటీస్ కొరకు 75 లక్షల గ్రాంట్ ఇవ్వటం జరిగిందన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ 2021, 2022 సంవత్సరా లకు సంబంధించిన 27 వ, 28 వ స్నాతకోత్సవాలను ఒకేసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. 21 వ స్నాతకోత్సవానికి సంబంధించి 53 మంది విద్యార్థులకు 72 మెడల్స్ ( 55 గోల్డ్, 17 సిల్వర్), 18 క్యాష్ ప్రైజ్ లు, 28 వ స్నాతకోత్సవానికి సంబంధించి 67 మంది విద్యార్థులకు 84 మెడల్స్ ( 60 గోల్డ్, 24 సిల్వర్), 20 క్యాష్ ప్రైజ్ లు అందించనున్నారన్నారు. పీహెచ్ డీ పూర్తి చేసిన 5 మందికి పీహెచ్ డీ పట్టాలు, సూపర్ స్పెషాలిటీ లో 1 కి డిగ్రీ అందించనున్నారు. మెడల్స్ వచ్చిన వారు స్నాతకోత్సవానికి వచ్చి తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్. సూర్యప్రభ, జాయింట్ రిజిస్ట్రార్ (అకడమిక్) కే. నీలిమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కే. సుసన్న రామర్స్ , ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ ఎమ్.వీ. అక్కి రాజు లు పాల్గొన్నారు.

## ఇకపై చదువుతో పాటే విదేశీ భాషల్లో శిక్షణ

-మొదటిపేజీ తరువాయి

విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు వివరించారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారని, ఇప్పుడు ఫారిన్ వెళ్తుంటే తమ తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారని యువతులు హర్షం వ్యక్తంచేశారు. పేద కుటుంబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందన్నారు.

# జగన్ సభ్యత్వం రద్దయితే... ఉపఎన్నిక

**కడప :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. ఆయన అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే పదవికే ఎసరు వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకూ బడ్జెట్ సమావేశాలు తొలి రోజు అంటే గవర్నర్ ప్రసంగం ఉండే సమయంలో మాత్రమే జగన్ తో పాటు ఆయన పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. పదకొండు మంది ఎమ్మెల్యేలు గత ఎన్నికల్లో గెలవడంతో వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని అధికార పక్షం చెబుతుంది. అదే సమయంలో శాసనసభలో ప్రతిపక్షం అనేది లేదు కాబట్టి తమకు ఆ హోదా ఇవ్వాలని వైసీపీ డిమాండ్ చేస్తుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం శాసనసభలో పది శాతం మంది సభ్యుల బలం ఉంటేనే ప్రతిపక్ష హోదా ఇస్తారు. అంటే కనీసం పందొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉండాల్సి ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో పదకొండు మంది ఎమ్మెల్యేలు మాత్రమే వైసీపీ నుంచి గెలవడంతో ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని కూటిమి పార్టీ లు చెబుతుంది. అయితే తమకు ప్రతిపక్ష హోదా దక్కితేనే ప్రజాసమస్యలపై చర్చించడానికి అవసరమైన సమయం దక్కుతుందని వైసీపీ వాదిస్తుంది. తమ గొంతు వినిపించని సభలో తాము ఎందుకు రావాలంటూ వైసీపీ ప్రశ్నిస్తుంది. అయితే ఈసారి ఖచ్చితంగా జగన్ తో పాటు ఎమ్మెల్యేలందరూ హాజరు కావాల్సి ఉంది. లేకపోతే రాష్ట్రంలో మరో ఉప ఎన్నిక వచ్చే అవకాశముంది. టీడీపీలో హాట్ టాపిక్ అరవై రోజులు వరసగా... ఒక సభ్యుడు వరసగా అరవై సమావేశ దినాలు గైర్హాజరయితే ఆ సభ్యుడు తన ఎమ్మెల్యే పదవి కోల్పోయే అవకాశముంది. ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యేను అనర్హుడిగా ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ అధికారం రాజ్యాంగంలో శాసనసభకు ఉంది. అయితే జగన్ మాత్రం ఈసారి అసెంబ్లీ సమావేశాలకు ఖచ్చితంగా హాజరు కావాల్సి ఉంటుంది. లేకపోతే పులివెందులకు ఉప ఎన్నికలు రావడం ఖాయంగా కనిపిస్తుంది. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా జగన్ శాసనసభ సమావేశాలకు హాజరవుతారా? లేక ఉప ఎన్నికల్లో తేల్చుకుందామని జగన్ గైర్హాజరవుతారా? అన్నది చూడాల్సి ఉంది. జగన్ పంతానికి పోతే పదవికే ప్రమాదం సంభవిస్తుంది. రాజీ పడితే సభలో ఏం జరుగుతుందన్నది ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. శాసనసభకు హాజరైతే మాత్రం సమావేశాలు హాట్ హాట్ గా జరిగే అవకాశముంది.

# సంపాదకీయం

## తాతాబామ్మల వెలుగు జిలుగులు

మన జీవితంలో ప్రముఖ పాత్రను పోషించే నిన్నటితరం నేతలు నేటి మన తాతాబామ్మలు. మన కుటుంబానికి వారే కనిపించని తల్లి వేర్లు.మన కుటుంబ వృక్షానికి శిఖరాగ్రంలో వారు ఉన్నారు. గ్రాండ్‌పేరెంట్స్ లేదా తాత, బామ్మలు గత తరం పౌర సమాజ యంత్ర ఇంధనాలు. నిన్నటి జయాపజయాలకు వారే పునాదులు. ఒక వ్యక్తి తల్లితండ్రుల తల్లిదండ్రులను తాత బామ్మలుగా ముద్దుగా పిలుస్తాం. తండ్రి గారి తండ్రి లేదా తల్లి గారి తండ్రిని తాత అని పిలుస్తాం. అలాగే తండ్రి గారి తల్లి (నానమ్మ) లేదా తల్లి గారి తల్లిని (అమ్మమ్మ) బామ్మ అని అంటున్నాం. వీరినే గ్రాండ్‌పేరెంట్స్ అని ఆంగ్లంలో వ్యవహరిస్తున్నాం. మీ పిల్లలు మీ తల్లితండ్రులకు మనుమలు లేదా మనుమరాళ్లు (గ్రాండ్ చిల్డ్రన్) అవుతారని మనకు తెలుసు. తాత, బామ్మలతో మనుమలు లేదా మనుమరాళ్లతో విడదీయరాని సంబంధం ఏర్పడుతుంది. నేటి డిజిటల్ న్యూక్లియర్ ఫ్యామిలీ కాలంలో తాతాబామ్మలకు దక్కవలసినంతగా ఆదరణ, ప్రేమ, ఓదార్పు అందడం లేదు. తాతాబామ్మలతో మనుమలు, మనుమరాళ్లు అత్యంత చనువుగా, రక్త సంబంధంతో ఏకమై పోతారు. గతంలో కుటుంబ పెద్దలుగా భారాన్ని మోసి, బాధ్యతగా వారి ఎదుగుదలకు జీవితాలను దారపోసి వృద్ధాప్యంలో తాతాబామ్మలుగా ఎవరికీ పట్టని, గిట్టని ముసలి వాళ్ల వలె దీనంగా బతుకులను కొనసాగిస్తున్న తాతాబామ్మలకు ప్రేమను పంచడం, వారి బాగోగులు పట్టించుకోకపోవడం, వారి పట్ల తర్వాత తరానికి వారి పాత్రను అవగాహన కల్పించడం, అవసర సమయాల్లో వారికి ఊతకర్రలుగా మఆరడం, వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రచి ఏట కార్మికపు దినం (సెప్టెంబర్ తొలి సోమవారం) తర్వాత వచ్చే తొలి ఆదివారం రోజున, అనగా 07 సెప్టెంబర్ 2025న "జాతీయ తాతబామ్మల దినోత్సవం (నేషనల్ గ్రాండ్‌పేరెంట్స్ డే)" పాటించడం 1960ల్లో ప్రారంభం అయ్యింది. జాతీయ గ్రాండ్‌పేరెంట్స్ దినోత్సవాన్ని ప్రారంభించిన మరియన్ లుసైల్–మాక్ క్వేడ్ దంపతులకు 14 మంది సంతానం, 43 మంది మనుమలు–మునుమరాళ్లు, 10 ముని మనుమలు–మనుమరాళ్లు, ఒక ముని ముని మనుమడు–మనుమరాలు ఉన్నారు. ఈ దినోత్సవం రోజున మన తాతబామ్మలతో కలిగి గడపడం, పిక్నిక్‌కు వెళ్లడం, గత గుర్తులను నెమరు వేసుకోవడం, దూరంగా ఉన్నట్లు అయితే గిఫ్టులా లేదా కార్డులను పంపించడం, వారి దీవెనలను తీసుకోవడం, వారిని సంతోష పెట్టే కార్యాలు నిర్వహించడం, వారు చెప్పిన కథలను గుర్తు చేసుకోవడం, వారి అనుభవాలతో మన జీవన గమనాలను నిర్దేశించుకోవడం, వారితో ఫోటోలు దిగడం, వారి ఆరోగ్యాలను తెలుసుకోవడం పట్ల ఆసక్తి చూపడం, మనుమలు–మునుమరాళ్లు లేని తాతాబామ్మలతో కొంత కాలం గడపడం లాంటి సత్కార్యాలు చేపట్టవచ్చు. అపార మనుభవం పునాదిగా మన తాతాబామ్మలు మనకు అవసరమైన సమయాల్లో మంచి సూచనలు, జాగ్రత్తలు, మార్గ నిర్దేశాలు చేస్తారు. తమ అపార వివేకం, జయాపజయాల అనుభవంతో కుటుంబానికి సురక్షిత గమనాన్ని చూపగలరు. నిన్నటి "సూపర్ హీరోలు" నేటి మన గ్రాండ్‌పేరెంట్స్. తాతాబామ్మలతో మనుమలు–మునుమరాళ్లకు విడదీయరాని బేషరతు ప్రేమ, అనుబంధం, ఆప్యాయతలు ఉంటాయి. తాతాబామ్మలతో మనుమలు–మనుమరాళ్లు చేసే ఆలింగనాల్లో పవిత్ర ప్రేమ ఇమిడి ఉంటుంది. తాతాబామ్మలు చెప్పే చిట్టిపొట్టి కథలు మనుమలు–మనుమరాళ్లకు రేపటి జీవిత పాఠాలు. వారు చెప్పే నీతి కథలు, ఆసక్తికర అంశాలు రేపటి తరానికి వ్యక్తిత్వ వికాస పాఠాలుగా మారిపోతాయి. తాతాబామ్మలకు మనం ఊత కర్ర కావాలి. మనం కాలు జారినపుడు వారు మనకు ధైర్యాన్ని నూరి పోస్తారు. నేటి మనుమలు–మనుమరాళ్లు వారి వారి తాతాబామ్మలకు అపరిమిత ప్రేమ, ఆదరణ, గౌరవం అందజేయాలని మరువరాదు. తాతాబామ్మలను కలిగి ఉండడం ఓ అదృష్టం. వారు మన కుటుంబానికి అనుభవ పాఠాలు నేర్తుతారు. వారిని సంతోష పెట్టడం మన కనీస కర్తవ్యం. వారిని ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పెట్టరాదు. నేటి తండ్రి రేపటి తాత అని, నేటి మనుమలు రేపటి తండ్రి అని మరువరాదు. తాతాబామ్మలు అత్యుత్తమ గుణగణాలు, నైతికత, మానవీయ విలువలను ప్రేమగా, అవలీలగా, ఉచితంగా, ఆసక్తికరంగా నేర్పే మేధావులు అని గుర్తుంచుకోవాలి. నేటి పిల్లల ఎదుగుదలలో తాతాబామ్మల పాత్ర అనిర్వచనీయం. భారత్‌లో పెళ్లిళ్లు త్వరగా చేయడం వల్ల 50 ఏండ్లకే తాతాబామ్మలుగా మారుతున్నారు. న్యూక్లియర్ కుటుంబాల సంస్కృతి పెరగడంతో తాతాబామ్మలు ఎవరికీ కాని వారు అవుతున్నారు, ఆర్థిక ఇబ్బందుల్లో సతమతం అవుతున్నారు. నిరాదరణకు గురి అవుతున్నారు. బలవంతంగా అనాధాశ్రమాల్లో చేరుతున్నారు. వారి సంతానం నుంచి దూరం అవుతున్నారు. చివరి రోజుల్లో శోక సముద్రంలో మునిగి ఊపిరాడక శ్వాస వదులుతున్నారు. ఏ విధంగా ప్రవర్తించినా తాతాబామ్మలకు ముడనుమలు–మనుమరాళ్లు చిట్టి పొట్టి యువ రాజులు, యువ రాణులే అని గమనించాలి. తాతాబామ్మలను గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలి. వారి జీవిత చర్మ అంకం సుఖ సంతోషాలతో కొనసాగే విధంగా చూసుకోవాలి.

# ఖగ్రాస రాహుగ్రస్త చంద్రగ్రహణం విశేషం

ఖగ్రాస రాహుగ్రస్త చంద్రగ్రహణం భాద్రపద పూర్ణిమ ఆదివారం సంభవించ బోయే విశేషమైన ఆకాశ సంఘటన. మనిషి ఆకాశాన్ని పరిశీలించడం ప్రారంభించిన నాటి నుండి చంద్రుడు అతనికి రహస్య మయమైన ఆకర్షణగా నిలిచాడు. పౌర్ణమి రోజున చంద్రుడు సంపూర్ణ కాంతితో మెరిసి పోతాడు. అయితే కొన్ని సందర్భాల్లో భూమి నీడలోకి ప్రవేశించి నల్లటి లేదా ఎర్రటి వర్ణంతో మారిపోతాడు. అదే చంద్రగ్రహణం. భూమి, సూర్యుడు, చంద్రుడు ఒకే రేఖలో చేరినప్పుడు భూమి నీడ చంద్రునిపై పడుతుంది. సూర్యుడికి, చంద్రుడికి మధ్యగా భూమి వెళ్ళినప్పుడు, భూమి నీడ చంద్రుడిని పూర్తిగా కప్పివేస్తుంది. చంద్రుడు పూర్తిగా భూమి నీడలో మునిగితే దాన్ని ఖగ్రాస చంద్రగ్రహణం అంటారు. ఈ సమయంలో చంద్రుడు రక్తవర్ణంలో మెరిసిపోతాడు. దీనిని రక్త చంద్రుడు లేదా బ్లడ్ మూన్ అని పిలుస్తారు. 2025 సెప్టెంబర్ 7 ఆదివారం భాద్రపద పూర్ణిమ రోజున జరిగే ఈ ఖగ్రాస చంద్ర గ్రహణం భారత దేశంలో పూర్తిగా దర్శనమిస్తుంది. భారత ఖగోళ పరిశోధన మండలి గణనల ప్రకారం ఈ గ్రహణం ఈ గ్రహణం రాత్రి 9 గంటల 58 నిమిషాలకు భారత కాల మానం ప్రకారం ప్రారంభమవుతుంది.పాక్షిక గ్రహణం ప్రారంభం: సెప్టెంబర్ 7, 2025, రాత్రి 9:57:05 గంటలకు, గరిష్ట గ్రహణం (శిఖరం): సెప్టెంబర్ 7, 2025, రాత్రి 11:41:50 గంటలకు, పాక్షిక గ్రహణం ముగింపు: సెప్టెంబర్ 8, 2025, తెల్లవారు జామున 1:26:35 గంటలకు. భారత దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పూర్తిగా కనిపిస్తుంది. గ్రహణ వేధ ప్రారంభం: సెప్టెంబర్ 7, 2025, మధ్యాహ్నం 12:57:05 గంటలకు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారికి గ్రహణ వేధ: సెప్టెంబర్ 7, 2025, సాయంత్రం 6:57:05 గంటలకు, గ్రహణ వేధ ముగింపు: సెప్టెంబర్ 8, 2025, ఉదయం 5:20:00 గంటలకు... ఈ సమయాలు దేశవ్యాప్తంగా స్వల్ప తేడాలతో కనిపిస్తాయి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో ఈ గ్రహణం స్పష్టంగా దర్శనమిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఇది ఆసియా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, యూరప్, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో కనిపించనుంది. ముఖ్యంగా భారత దేశం, శ్రీలంక, నేపాల్, ఆస్ట్రేలియా, ఆఫ్రికా తూర్పు దేశాల్లో సంపూర్ణ ఖగ్రాసం స్పష్టంగా వీక్షించవచ్చు. అమెరికా ఖండంలో మాత్రం భాగంగా మాత్రమే కనిపిస్తుంది. చంద్ర గ్రహణం పూర్వాభాద్ర, శతభిషా నక్షత్రాలలో శనీశ్వరుడు అధినేత అయిన కుంభ రాశిలో ఏర్పడనుంది. ఈ నేపథ్యంలో చంద్ర గ్రహణాన్ని కుంభ, సింహ రాశుల వారు గ్రహణాన్ని





చూడకుండా ఉండటం మంచిది. చరిత్రలో చంద్ర గ్రహణాలు అనేక సందర్భాల్లో మానవ జీవనాన్ని ప్రభావితం చేశాయి. 1504 జనవరి 29న క్రిస్టోఫర్ కొలంబస్ జమైకాలో స్థానికులను ప్రభావితం చేసేందుకు చంద్ర గ్రహణాన్ని ఉపయోగించాడు. 1910 ఫిబ్రవరిలో హేలీ ధూమ కేతువు సమీపంలో ఉన్నప్పుడు సంభవించిన చంద్రగ్రహణం ప్రపంచ వ్యాప్తంగా భయాందోళనలు కలిగించింది. 2018 జూలై 27న 21వ శతాబ్దంలోనే అతి దీర్ఘమైన ఖగ్రాస చంద్రగ్రహణం జరిగి 1 గంట 43 నిమిషాలపాటు కొనసాగింది. 2022 నవంబర్ 8న జరిగిన చంద్రగ్రహణం ఆసియా, ఆస్ట్రేలియా, అమెరికాలో అద్భుతంగా కనిపించింది. దాదాపు 100 సంవత్సరాల తర్వాత పితృపక్షం ప్రారంభం వేళ చంద్ర గ్రహణం ప్రారంభమవుతుంది. పురాణాల ప్రకారం సముద్ర మథనంలో అమృతాన్ని దొంగిలించిన రాహువు విష్ణువు సుదర్శన చక్రముతో శిరస్సు కోల్పోయి గ్రహ శక్తులుగా మారాడు. అప్పటి నుండి రాహువు సూర్యుడు, చంద్రుణ్ణి తరచుగా గ్రహిస్తూనే ఉంటాడని విశ్వాసం. అందువల్ల చంద్ర గ్రహణం రోజున ఉపవాసం చేయడం, మంత్ర జపం చేయడం, స్నానం చేసి దానం చేయడం శ్రేయస్కరమని శాస్త్రోక్తం. తులసి ఆకులు ఆహారంలో వేసి భద్ర పరచడం, గ్రహణ సమయం మొత్తం విష్ణు నామస్మరణ చేయడం పుణ్యప్రదమని స్మృతులు చెబుతున్నాయి. పితృ దేవతలకు తర్పణం చేయడం కూడా విశేష ఫలప్రదం. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం చంద్ర గ్రహణం రాశులపై ప్రభావం చూపుతుంది. కర్కాటక, మకర రాశుల వారికి ఇది శుభప్రదమని, మిథున, ధనుస్సు రాశుల వారికి ఆర్థిక, మానసిక ఒత్తిడులు తలెత్తవచ్చని విశ్లేషణలు ఉన్నాయి. వృషభ, తుల, వృశ్చిక, కుంభ రాశుల వారికి మిశ్ర ఫలితాలు ఉంటాయి. అయితే భక్తి, జపం, ధ్యానం ద్వారా ప్రతికూలతలు తగ్గుతాయని విశ్వాసం. శాస్త్రీయంగా చంద్ర గ్రహణం ఖగోళ శాస్త్రవేత్తలకు పరిశీలనకు అరుదైన అవకాశం. టెలిస్కోపులతో చంద్రుని వర్ణ మార్పులను, భూమి వాతావరణ ప్రభావాలను అధ్యయనం చేస్తారు. చంద్రగ్రహణం భూమి వాతావరణ స్థితిగతులను అంచనా వేసే సహజ పరిశోధన. మొత్తానికి 2025 భాద్రపద పూర్ణిమ ఆదివారం సంభవించే ఖగ్రాస రాహు గ్రస్త చంద్రగ్రహణం శాస్త్రపరంగా అరుదైన దృశ్యం, పురాణ దృష్టిలో రాహు చంద్రుని కల్పిత సంగ్రామం, ధార్మికంగా పుణ్యకర సమయం, జ్యోతిష్య పరంగా గణనీయమైన ప్రభావం కలిగిన సందర్భం. గ్రహణాలు ఆసక్తికరమైన ఖగోళ సంఘటనలు అయినప్పటికీ, చంద్రగ్రహణం కేవలం ఆకాశపు నీడ మాత్రమే కాదు, అది శాస్త్రం, పురాణం, ధర్మం, సంస్కృతి అన్నింటినీ మిళితం చేసే అపూర్వమైన అనుభవం.

# అజారామరాలు... ఉషశ్రీ పురాణ వ్యాఖ్యానాలు

తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు ఉషశ్రీ. తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా, తమ రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగుసీమలో ఉషశ్రీ అందరికీ సుపరిచితులు. ఆప్పట్లో ఆయన గొంతుని, మాట సరళిని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరంటే అది అతిశయోక్తి కానేకాదు. ధర్మ సందేహాలు అనే పదబంధం వినబడితే ఉషశ్రీ గుర్తుకు రాక మానరు. ఆకాశవాణి ద్వారా ఆ కార్యక్రమాన్ని అంతగా ప్రాచుర్యం గావించారు ఉషశ్రీ. పురాణ ప్రవచనంలోనే కాక ప్రత్యక్ష వ్యాఖ్యానాల లోనూ తెలుగు శ్రోతలపై చెరగని ముద్ర వేసిన 'గళగంధర్వుడు' ఉషశ్రీ. తెలుగు దేశంలో రేడియో స్వర్ణయుగ వైభవాన్ని శిఖరస్థాయికి చేర్చిన దిగ్దంతులలో అగ్ర తాంబూలం ఆయనదే అనడం అతిశయోక్తికాదు. ఉషశ్రీ (మార్చి 16, 1928 – సెప్టెంబరు 7, 1990) అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారంలో 1928 (ప్రభవ తెలుగు సంవత్సరం) సంవత్సరం మార్చి 16 (ఫాల్గుణ బహుళ త్రయోదశి) న జన్మించారు. తండ్రి ఆయుర్వేద వైద్యులు పురాణపండ రామూర్తి, తల్లి కాశీ అన్నపూర్ణ. వారికి నలుగురు సంతానం. డాక్టర్ గాయత్రి, పద్మావతి, వైజయంతి, కళ్యాణి.జాతీయోద్యమ సమయంలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధిగా పని చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక వేదికల ద్వారా రామాయణం, మహాభారతం మహాభాగవతం ప్రవచనం చేశారు. ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు భారత, రామాయణ, భాగవతాలను ప్రతి వారం సీరియల్‌గా చెపుతూ, అశేష తెలుగు శ్రోతలను ఉర్రూత లూగించారు. పురాణాలను పుక్కిట పట్టిన సాహితీ ద్రష్ట. రామాయణ భారతాలు పనికిమాలిన గ్రంథాలు అని నిరసించే హేతు వాదులనూ, అవి పరమ పవిత్రమయిన మత గ్రంథాలు అని గుడ్డిగా ఆరాధించే చాందసులను ఇద్దరినీ సమానంగా నిందించి, ఈ రామాయణ భారతాలు మానవజాతి సర్వకాలాల లోనూ సుఖశాంతులతో మనుగడ సాధించడానికి అవసరమయిన విశేషాలను అందించే గ్రంథాలు మాత్రమే అనీ, అందుచేతనే ఇవి ఇన్నివేల సంవత్సరాలు జీవించ గలిగాయనీ ఉషశ్రీ స్పష్టం చేశారు. రేడియోలో ఉషశ్రీగా పేరొందక ముందు కవిత్వం, గేయాలు, యక్షగానాలు, ఎన్నో కథలు, నవలికలు రాసారు. ఎమెస్కో వారు కూడా ఎన్నో ప్రచురించారు. రేడియోలో వార్తలు కూడా చెప్పేవారు. రేడియో నాటకాలు రాసేవారు. రేడియో నాటకాల్లో పాల్గొనేవారు. 1973 లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. అప్పట్లో, దూరదర్శన్ లేదు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. ఆయన ఉచ్చారణ ఎంత గంభీరమో, రచనా శైలి కూడా అంతటి నారికేళపాకంగా ఉండేది. శ్రోతలు రేడియోల ముందు నుండి కదలక ఉండేవారు. భగవద్గీతను, సుందరాకాండను పండిత పామరులను అలరించేలా, అందరికీ అర్థమయ్యేలా చేశారాయన. ధర్మసందేహాల కార్యక్రమం రేడియోలో వస్తూంటే పండిత పామరులనే బేధాల్లేకుండా రేడియోకి అతుక్కుని పోయేవారు. అయన కార్యక్రమం ప్రారంభం అయినంటే, రిక్షా కార్మికులు మొదలుకొని, రోడ్లపై నడిపేవారు కూడా ఆగి, రేడియో ఉన్న షాపు వద్ద విని వెళ్ళేవారు. రోడ్లపై జనసంచారం ఉండేది కాదు. నేటి క్రికెట్ మాచ్ కి మించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమం అది. మొదట శనివారం నాడు పది నిమిషాల కార్యక్రమంగా మొదలై తరువాత శ్రోతల కోరికపై అరగంట, ఆ తర్వాత ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మార్చక తప్పలేదు. ఉషశ్రీ వాణి, ప్రత్యేకమైన బాణీ శ్రోతల్ని యెంతగా ఉర్రూత లూగించేవంటే వ్యాసపీఠం ప్రసారాల్ని నిలిపి వేసినప్పుడు రెడియో స్టషన్ యెదుట ధర్నాలు కూడా జరిగేవి. ఉషశ్రీ స్వరానికి వున్న పాపులారిటీకి అది మచ్చు తునక. దీన్ని బట్టి ఆయన కార్యక్రమాలు శ్రోతలను ఎంతగా ప్రభావితం చేశాయో స్పష్టం అవుతున్నది. 1979 లో పి.వి.ఆర్.కె ప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉన్నపుడు ఉషశ్రీ చేత భాగవతం రాయించి పాతికవేల ప్రతులు ముద్రింప జేసి అతి తక్కువ ధరలో భక్తులకు అందించారు. అయితే ఆయన రెండున్నర రూపాయలకు విక్రయించే చర్యలు గైకొనగా, తర్వాత వచ్చిన అధికారులు తొమ్మిది రూపాయలకు పెంచారు. భారతం, రామాయణాలు కూడా పదివేల ప్రతులు ముద్రించి కృష్ణా పుష్కరాల సమయంలో విడుదల చేశారు. దైవభక్తి, దేవుడిమీద అచంచల విశ్వాసం, జాలి, దయ, కరుణ, సున్నితత్వం, సేవా దృక్పథం, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం ఆయన స్వభావం. ఆయన తనకు మాత్రమే తెల్సి ఇంకెవ్వరికీ చెప్పకుండా చేసిన సాయాలు, దానాలెన్నో. మానవ విలువలు, సంబంధాలకు ఎంతో విలువ నిచ్చేవారు. 1986–90ల మధ్య ఆంధ్రజ్యోతి, స్వాతి వారపత్రికలలో ఉషశ్రీ పాఠకుల ధర్మసందేహాలకు సమాధానాలు కార్యక్రమం నిర్వహించారు. వీరకాకాని అంతిమ యాత్ర, భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభించిన రాజమండ్రి – కొవ్వూరు మధ్య గోదావరి నదిపై నిర్మించిన రోడ్ – కమ్ రైలు వంతెన ప్రారంభోత్సవం, భద్రాద్రి రామయ్య కల్యాణం, కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలి ప్రత్యక్ష వ్యాఖ్యానం లాల్ బహదూర్ శాస్త్రి హైదరాబాద్ పర్యటన సందర్భంగా చేసిన ప్రత్యక్ష వ్యాఖ్యానం, తదితరాలు ఆయన వాగ్ధాటి, సమయస్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమయోచిత సందర్భానుసార పద ప్రయోగ ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. రాజాజీ ప్రసంగాలను అనువదించారు.

# సహ్యాద్రి ఒడిలో సజీవ చిత్రపటం

తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలోని సహ్యాద్రి పర్వత పంక్తుల మధ్య సాగే కుంటాల జలపాతం ప్రకృతి వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. నేరడిగొండ మండలంలోని కుంటాల గ్రామ సమీపంలో గోదావరి ఉపనది కడెం నది పై ఏర్పడిన ఈ జలపాతం రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైనదిగా గుర్తింపు పొందింది. జిల్లా కేంద్రం ఆదిలాబాద్ నుండి సుమారు అరవై కిలోమీటర్ల దూరంలో, జాతీయ రహదారి 44కు సమీపంలో ఉండటంతో పర్యాటకులకు చేరుకోవడం సులభమే. సుమారు 45 మీటర్ల ఎత్తు నుంచి జలపాతంలా కురిసే నీటి ప్రవాహం ఘోషిస్తూ కిందకు జారిపడే దృశ్యం అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ ప్రాంతానికి శకుంతల, దుష్యంతుల పురాణ కథతోనూ అనుబంధం ఉంది. స్థానికుల విశ్వాసం ప్రకారం శకుంతల ఈ జలపాతం వద్ద తరచుగా స్నానం చేసేదని చెబుతారు. ఈ కారణంగా కుంటాల జలపాతం ఆధ్యాత్మికతతో కూడిన ప్రాధాన్యం కూడా సంతరించుకుంది. జలపాతం సమీపంలోని రాతిగుహల్లో ప్రతిష్ఠితమైన శివలింగాలు ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా జరిగే సోమన్న జాతరకు కేంద్రంగా నిలుస్తాయి. వేలాది మంది భక్తులు ఆ లింగాలను దర్శించుకుని పూజలు చేసి జాతరలో పాల్గొంటారు. కుంటాల పరిసరాలలో మూడు జలగుండాలు ఉండగా, వాటిలో ప్రముఖమైనది సోమన్న గుండం. అడవులతో నిండిన ఈ ప్రాంతం ప్రకృతి వైవిధ్యానికి నిలయం. టేకు చెట్లు అధికంగా ఉండే ఈ అటవీ ప్రదేశంలో అనేక జంతువులు, పక్షులు విస్తారంగా కనిపిస్తాయి. వర్షాకాలం రాగానే ఈ ప్రాంతం సజీవ చిత్రపటంలా మారుతుంది. జూలై నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో కడెం నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహించి జలపాతం మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఈ సమయంలో ఒకేరోజులో పదివేల నుండి పదిహేను వేల వరకు సందర్శకులు రావడం సాధారణం. పర్యాటక శాఖ అంచనాల ప్రకారం వర్షాకాలంలో లక్ష మందికి పైగా పర్యాటకులు ఈ జలపాతం సోయగాన్ని ఆస్వాదించేందుకు వస్తారు. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి కూడా విస్తారంగా సందర్శకులు తరలివస్తారు. టీఎస్ఆర్టీసీ వారాంతపు ప్రత్యేక బస్సు సర్వీసులు ఈ రద్దీకి సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. అయితే ఈ స్థలంలో పర్యాటక సౌకర్యాలు తక్కువగా ఉండటం పెద్ద సమస్యగా మారింది. పార్కింగ్ స్థలాలు, మరుగుదొడ్లు, త్రాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలు సరిపోక సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లుగా స్థానిక ప్రజలు అభివృద్ధి కోసం విన్నవించినా ప్రతిపాదనలు పత్రాలపై మాత్రమే నిలిచిపోతున్నాయి. ఇదే సమయంలో భద్రతా పరమైన లోపాలు కూడా తీవ్ర సమస్యగా మారాయి. ఇప్పటివరకు జలపాతం వద్ద జారి పడటం, ఈతకు ప్రయత్నించడం వంటి కారణాలతో కనీసం ముప్పై అయిదు ప్రాణనష్టాలు సంభవించినట్లు అధికార గణాంకాలు

## దూర విద్యపై అవగాహన ర్యాలీ




**పెంటపాడు, సెప్టెంబర్:6 ( మీ వార్త ప్రతినిధి )** దూర విద్యా విధానంపై మండల కేంద్రమైన పెంటపాడు లో అవగాహన ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ ర్యాలీకి అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర విద్యా విధానం ద్వారా ఎవరైనా చదువు మధ్యలో మానేసిన వారు పదో తరగతి ఇంటర్మీడియట్ కోర్సులు పూర్తి చేయడానికి ప్రభుత్వం దూర విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు మహిళలు వ్యాపారంలో చేసుకునేవారు చిరు ఉద్యోగులు ఆర్థికంగా వెనుకబడిన వారు ఈ విధానం ఒక సదవకాశం అన్నారు. ఆసక్తి కలిగిన వారు ఏదైనా ఐదు సబ్జెక్టులు ఎన్నుకోవాలని, వారికి సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తారని చెప్పారు అంతేకాకుండా ఉచితంగా పార్టీ పుస్తకాలు అభ్యాసన సామాగ్రి ఇంటికి పంపిస్తారని వివరించారు జ్ఞాన ధార యూట్యూబ్ ఛానల్ ద్వారా పాఠ్యాంశాలు బోధిస్తారని చెప్పారు ప్రస్తుతం ఉన్న స్థితిని మార్చి ఉన్నత స్థాయిలోకి వెళ్లడానికి ఈ దూర విద్యా విధానం ఉపయోగపడుతుందని వివరించారు. ఈ ర్యాలీ అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలను ఎండి సత్యనారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం శ్రీనివాసరావు, టీవీ రామకృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ అంగన్వాడీ సిబ్బంది సచివాల సిబ్బంది విద్యార్థులు సి ఆర్ ఎం టి ఎస్ పాల్గొన్నారు.

## వడి వడిగా డిగ్రీ కళాశాల అడుగులు

**కళాశాల రహదారి నిర్మాణం లో ఎమ్మెల్యే చొరవ**

**రెండు కోట్లతో భవనాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్**




**అమలాపురం, మి వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 6** అమలాపురంలో పేద విద్యార్థుల కోసం అందుబాటులో తెచ్చిన డిగ్రీ కళాశాల నాలుగు రోజులు క్రితం ప్రారంభం అయ్యింది. పేరూరు హై స్కూల్ గ్రౌండ్ లో రెండు కోట్లతో డిగ్రీ కళాశాల భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు దూకుడు పెంచారు. దానికి సంబందించిన నిధులు సాధించారు. రెండు నెలల్లో శాశ్వత భవనాల శంకుస్థాపన కు శాసన సభ్యులు ప్రణాళిక చేస్తున్నారు. హై వే కు అనుకుని వున్న స్కూల్ రహదారి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. 20 రూమ్స్ తొలి విడత నిర్మాణం చేస్తారు.

## 87 వేలకు దక్కించుకున్న "గణపతి లడ్డు"

కాట్రేనికోన కాట్రేనికోన మండల పరిధిలో కందికుప్ప గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారి దేవాలయంలో వినాయక నవరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి శోభా యాత్రలో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించారు అనంతరం జరిగిన 18 కిలోల లడ్డు వేలం పాటలో వ్యాపారి నూకల పెద్దకాపు 87 వేల100 రూపాయలకు కైవసం చేసుకున్నారు,ఆలయ కమిటీ వారు గణపతి లడ్డును పెద్దకాపు కుమారుడు నూకల మణికంఠ స్వామికి అందజేశారు,ఆలయ కమిటీ సభ్యులు,బంధువుల,అబిమానులు సమక్షంలో ఆయన గృహానికి తీసుకుని వెళ్లారు,ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు,గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బండారును కలిసిన ఎన్ఆర్ఐ రాయుడు



**ఆలమూరు, సెప్టెంబర్ 06,(మీ వార్త ప్రతినిధి)** కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును ఎన్నారై బెహరాన్ జనసేన పార్టీ కన్వీనర్ రాయుడు వెంకటేశ్వరరావు శనివారం కలిసి సాలువాతో సత్కరించారు. ఆలమూరు మండలం చెముడు లంక గ్రామానికి చెందిన ఎన్నారై రాయుడు వెంకటేశ్వరరావు గత సార్వత్రిక ఎన్నికలను కూటమి అభ్యర్థిగా బండారు సత్యానందరావు విజయానికి ఎన్నారై టీం గా వచ్చి పనిచేసిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం ప్రజాదరణ పొందుతూ సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కలిసి రాయుడు వెంకటేశ్వరావు అభినందనలు తెలియజేశారు.

## కొబ్బరి చెట్టు పైనుండి జారి పడి పంచాయతీ వార్డు మెంబర్ మృతి



**ముమ్మిడివరం సెప్టెంబర్ 6 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం చిన్న కొత్తలంక పంచాయతీ రెండో వార్డు సభ్యుడు కముజు వీర వెంకట సత్యనారాయణ 48(సూరిబాబు) దుర్మరణం చెందారు. శనివారం ఉదయం కొబ్బరి బొండం తీసేందుకు చెట్టు ఎక్కి కాలుజారి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య శ్రీలక్ష్మి,కుమార్తె,వృద్ధ తల్లి దండ్రులు సత్యనారాయణ, సత్యవతి ఉన్నారు. మృతదేహాన్ని ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందించారు. మృతుని భార్య శ్రీలక్ష్మి ఫిర్యాదు మేరకు ముమ్మిడివరం ఎస్సై జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. అందరితో కలివిడిగా ఉండే సూరిబాబు ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.కొబ్బరి చెట్టుపై నుండి జారి పడి పంచాయతీవార్డు మెంబర్ మృతి

## అన్నిదానాల కెల్లా అన్నదానం గొప్పది సుంకర పద్దయ్య వీధిలో అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం: సెప్టెంబర్ 6 మీ వార్తా జిల్లా ప్రతినిది** భీమవరం బీ అన్ని దానాలకెల్లా అన్నదానం గొప్పదని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం సుంకర పద్దయ్య వీధినిలోని వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం వద్ద 34వ వార్షిక మహోత్సవంలో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన అన్న సమారాధనను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ముందుగా మహా నివేదనకు పూజలు చేసి ప్రారంభించి 34 ఏళ్లుగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. కార్యక్రమంలో బోండాడ నాగ భూషణం, కమిటీ సభ్యులు జట్ల రాంబాబు, జట్టి వెంకటేశ్వరరావు, సింహాల దుర్గారావు, గౌరీ శివ, ముచ్చకర్ల సుబ్బారావు, సిరిసపల్లి సత్యనారాయణ, బాలు, జగ్రిపోతుల దుర్గారావు, ముచ్చకర్ల శివ, లంకి చిన్ని సభ్యులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నవ యుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా

**రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జాషువా జయంతోత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం బీ సెప్టెంబర్ 6 మీ వార్తా జిల్లా ప్రతిని** నవ యుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని, జాషువా సమాజంలోని సామాజిక రుగ్మతలను తన కలంతో ఎదుర్కొన్నారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖా సౌజన్యంతో ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గుర్రం జాషువా జయంతోత్సవాల బ్రోచర్ ను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించారు. గుర్రం జాషువా జయంతోత్సవాలను నిర్వహించడం గొప్ప విశేషమని, ఈ జయంతోత్సవాలు జయప్రదం కావాలని, నా వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు రచయిత దానశి ఉషారాణి, కార్యదర్శి డా యు విరత మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుంచి 15 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా గుర్రం జాషువా జయంతోత్సవాలను నిర్వహిస్తున్నామని, వివిధ కార్యక్రమాలు, కవులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 7 వ తేదీన భీమవరం శాఖ గ్రంథాలయంలో జాషువా జయంతోత్సవాలు ప్రారంభ మవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, పొత్తూరి బాపిరాజు, చల్లా రాము, కొప్పినిడి బాబీ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహ నిమగ్నం ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాల రాజు



**జీలుగుమిల్లి సెప్టెంబర్ 6బీ- (మీ వార్త విలేఖరి)** గణేష్ నవరాత్రి వేడుకలు ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం జీలుగుమిల్లి కాపుల బజారులో నిర్వహించిన గణేష్ విగ్రహ నిమగ్నం ఊరేగింపు కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి వేడుకలు ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీక అని తెలిపారు. పండుగలు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని యువతలో సేవా భావం, సమాజ పట్ల బాధ్యత పెరగాలని సూచించారు. ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఆలయ కమిటీ సభ్యుల కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, బిజెపి నాయకులు కోలా ధర్మరాజు, కోలా లక్ష్మణ్, జనసేన నాయకులు కోలా మధు, పాలోజి దుర్గా ప్రసాద్, నారగాని నరేంద్ర,చామన శేఖర్,కొట్టే శాంతి కుమార్, అనిల్,సురేష్,రాజేష్ స్థానిక ప్రజలు, యువత,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమలాపురం రూరల్ మండలంలో దారుణం భర్తను కిరాతకంగా హత్య చేసిన భార్య

**అమలాపురం,మి వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 6** అమలాపురం రూరల్ మండలం నడిపూడి గ్రామ శివారు మెట్ల రాంజీ కాలనీలో దారుణం చోటుచేసుకుంది. భార్య చేతిలో భర్త హత్యకు గురైన ఘటన స్థానికులను షాక్‌కు గురిచేసింది.కాకినాడ ఆర్టీసీ చెకింగ్ స్క్వాడ్‌లో పనిచేస్తున్న దొమ్మేటి రాంబాబు అనే వ్యక్తి, కుటుంబ విషయాలపై తలెత్తిన విభేదాల కారణంగా తన భార్య చేతిలోనే ప్రాణాలు కోల్పోయాడు. భర్త తన పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నాడని కోపంతో భార్య కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఎంపీ హరీష్ మాధుర్ ని కలిసిన ఏపీఎస్డిఏ డైరెక్టర్ విత్తనాల బుజ్జి



**కాట్రేనికోన, సెప్టెంబర్ 6(మీ వార్త విలేఖరి):** రాష్ట్ర ఆక్వా బోర్డు ( ఎపిఎస్ డిఎ) డైరెక్టర్ గా నియమితులైన కాట్రేనికోనకు చెందిన విత్తనాల నాగ శ్రీనివాసరావు (బుజ్జి) అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి, దుస్సాలువా తో ఆయన ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో వాసంశెట్టి రాజేశ్వరరావు, కముజు లక్ష్మీరమణారావు, జంగా శ్రీనివాస్, రేవు రమేష్, కాండ్రేకుల సత్య ప్రసాద్, మల్లాడి శ్రీనివాస్, చింతపల్లి శివ, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు



**ముమ్మిడివరం సెప్టెంబర్ 6 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం అయినాపురం బాడవ గ్రామంలో వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు ఆయన వెంట గుత్తుల సాయి,గొలకోటి దొరబాబు, పొద్దోకు నారాయణరావు(బాలు) చిక్కాల అంజిబాబు బొంతునాగరాజు బొక్కధర్మారావు,మట్టా సత్తిబాబు, ఇందుకురి పాండురంగరాజు యనమదల సుబ్బారావు సానబోయిన శ్రీనివాస్,మట్టపర్తి సతీష్,కేతా సాయిబాబు,కడలి సుబ్బారావు శీలం నాగరాజు మరియు భక్తులు పాల్గొన్నారు.

## 87 వేలకు దక్కించుకున్న "గణపతి లడ్డు"

కాట్రేనికోన కాట్రేనికోన మండల పరిధిలో కందికుప్ప గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారి దేవాలయంలో వినాయక నవరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి శోభా యాత్రలో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించారు అనంతరం జరిగిన 18 కిలోల లడ్డు వేలం పాటలో వ్యాపారి నూకల పెద్దకాపు 87 వేల100 రూపాయలకు కైవసం చేసుకున్నారు,ఆలయ కమిటీ వారు గణపతి లడ్డును పెద్దకాపు కుమారుడు నూకల మణికంఠ స్వామికి అందజేశారు,ఆలయ కమిటీ సభ్యులు,బంధువుల,అబిమానులు సమక్షంలో ఆయన గృహానికి తీసుకుని వెళ్లారు,ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు,గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# బంగారు పల్లెలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





రెండు కోట్ల రూపాయల నిధులతో త్రాగునీరు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.

**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 6 ( మీ వార్త ప్రతినిధి )** పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం నియోజకవర్గ పెంటపాడు మండలం, కస్పా పెంటపాడు గ్రామంలో జల జీవన్ మిషన్ ( జె జె ఎం) 2 కోట్ల రూపాయల నిధులతో త్రాగునీరు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మౌంజిపాడు గ్రామంలో ఓ హెచ్ ఎస్ ఆర్, వాటర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కొరకు జల జీవన్ మిషన్ (జె జె ఎం) లో భాగంగా త్రాగునీరు అభివృద్ధి కొరకు 64 లక్షల రూపాయల నిధులతో ప్రారంభించే నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో దోపిడి గురైన ఈ రాష్ట్రం నారా చంద్రబాబు నాయుడు ఆశయాలతో నరేంద్ర మోడీ ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ చేయూతతో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రతి గ్రామాన్ని బంగారు గ్రామంగా అభివృద్ధి చేస్తాం, కేంద్ర మంత్రి వర్మ మాంజిపాడు గ్రామానికి స్మశాన వాటిక అభివృద్ధికి 10, లక్షల రూపాయలు నిధులు ఇస్తానని మాట ఇచ్చారు ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు గ్రామంలో ఎన్నో సంవత్సరాల క్రితం పైపులైను వేయడం జరిగింది ఆ పైపులైను పూర్తిగా పాడుబడిపోయిన సందర్భం మంచినీరు కలుషితం అవుతుందని ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాను ఆయన సానుకూలంగా స్పందించారు. ఎక్కడైతే పైపులైను పాడైపోయిందో నాణ్యత మైన పైపులు వేసి సురక్షిత నీటిని ప్రజలకు అందించాలని రాజకీయాలు చేయకుండా అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని కూటమిని గెలిపించిన ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని పవన్ కళ్యాణ్ చేసిన సహకారానికి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు జల జీవన మిషన్ కేంద్ర ప్రభుత్వం నిధులతో 60, శాతం కేంద్ర ప్రభుత్వం 40, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జరిగే నిధులతో నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్ర రాష్ట్ర అంతా జరుగుతున్న అభివృద్ధి కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మన నియోజకవర్గానికి ఎక్కువ నిధులు ఇచ్చిన కూటమి నాయకులందరినీ కలుపుకుని వెళు తున్న శ్రీనివాస్ వర్మ నియోజకవర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. జలజీవనం మిషన్ ద్వారా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు మాంజిపాడు గ్రామంలో రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ని శంకుస్థాపన చేశామని ఈ గ్రామం డెల్టా ప్రాంత గ్రామం ప్రతి ఇంటికి తాగునీరు అందించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని వేసవికాలం తాగునీటి సమస్య రాకుండా 64, లక్షల రూపాయలతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మిస్తున్నామని తొందర్లోనే ఈ గ్రామానికి మంతినీటి సౌకర్యం కల్పించే విధంగా కే పెంటపాడు మాంజిపాడు రెండు గ్రామాలకు సుమారు 2, కోట్ల రూపాయలు నిధులతో నాణ్యత మైన ట్యాంకులను పైపులైనులను వేయిస్తున్నామని అన్నారు. భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ఈరోజు జలజీవని మిషన్ ద్వారా శంకుస్థాపన ప్రారంభోత్సవానికి నన్ను కూడా భాగస్వామిలు చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ అదేవిధంగా కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ చేస్తున్న కృషికి అభినందనీయం అని రాష్ట్ర కేంద్ర నిధులు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం చాలా ఆనందదాయకం, ప్రధాని మోడీ సహకారంతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల భూ సమస్యలను పరిష్కరించండి






ప్రభుత్వాన్ని వేడుకుంటున్న పోలవరం నిర్వాసితులు

**జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి)** రెవెన్యూ అధికారుల తీరు వలన నిర్వాసితులకు జీవనోపాధి లేకుండా పోవడమే కాకుండా స్థానిక గిరిజనులతో అనేక సమస్యలు ఇబ్బందులు పడుతున్నామని నిర్వాసిత గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు కారణంగా నిర్వాసిత గ్రామాలుగా కొరుటూరు, టేకురు గాజులగొంది గ్రామాలు జీలుగుమిల్లి మండలానికి వచ్చాము. అయితే రెవెన్యూ అధికారులు తమకు సమస్యలున్న భూములను ఇవ్వడంతో వ్యవసాయం చేసుకోలేక, కూలి పనులు దొరకక, జీవనోపాధి లేక అనేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాలలోని కుటుంబాలకు భూమికి భూమి క్రింద వివాదాలలో ఉన్న భూములను రెవెన్యూ అధికారులు తమకు అంటగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాలుగా తాము సాగు చేసుకోవడానికి వెళితే స్థానిక గిరిజనులు అడ్డుకొని తమపై దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పి. నారాయణపురం రెవెన్యూ పరిధిలోని 17 ఎకరాల పామాయిల్ తోటను నిర్వాసితులైన మూడు గ్రామాలకు భూమికి భూమి క్రింద రెవెన్యూ అధికారులు ఇచ్చారు. అయితే శనివారం జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలానికి చెందిన గిరిజనులు ఆ పామాయిల్ తోటలోకి అక్రమంగా ప్రవేశించి పామాయిల్ గెలలను కోసితీసుకువెళ్లేందుకు ప్రయత్నించగా స్థానిక నిర్వాసిత మూడు గ్రామాల గిరిజనులు అడ్డుకోవడంతో రెండు మండలాల గిరిజనులకు, నిర్వాసిత గిరిజనులకు మధ్య వివాదం తలెత్తి ఘర్షణ పడడంతో సమాచారం అందుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావు, ఎస్సై వి.క్రాంత్ కుమార్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఇరుపక్షాలతో మాట్లాడి శాంతింప చేశారు. అయితే స్థానికులు కోసిన పామాయిల్ గెలలను వారు తెచ్చిన ట్రాక్టర్ లో లోడ్ చేయించి నవభారత్ కాటా ద్వారా అమ్మి వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖాతాకు జమ చేస్తామని తెలిపారు. ఇరుపక్షాల గిరిజనులతో మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావు తెలిపారు. అయితే తమకు వివాదాల్లో ఉన్న భూములు అంటగట్టారని పోలీసులకు వద్ద నిర్వాసిత గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి భూ సమస్యలను పరిష్కరిస్తే వ్యవసాయం చేసుకొని జీవనోపాధి పొందుతామని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు..

# పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ భూ సేకరణ పై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష

**ఏలూరు (మీ వార్త జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 6** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శనివారం పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ భూ సేకరణ పై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు తూర్పుగోదావరి మన్యం జిల్లాలలోని పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిలో భాగంగా భూమికి భూమి ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మాణాలు తదితర పనులకు గాను ఏలూరు జిల్లాలో 4434 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటికే బుట్టాయిగూడెం జీలుగుమిల్లి మండలాలు 2181 ఎకరాల భూమిని గుర్తించడం జరిగిందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి తమ భూములు అందించిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి లో భాగంగా భూమికి భూమి ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం తదితర పనులకు గాను ఏలూరు జిల్లాలో మిగిలిఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. బుట్టాయిగూడెం జీలుగుమిల్లి మండలాలలో భూసేకరణ కు అవసరమైన భూములను గుర్తించాలని గుర్తించిన భూములకు సంబంధించి భూసేకరణ ప్రకటనలు జారీ చేయాలన్నారు. భూసేకరణ కోసం భూమిని గుర్తించిన తర్వాత ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించాలని అధికారుల ను ఆదేశించారు. భూములు గుర్తించిన తర్వాత ఆయా రైతులతో ఆర్డీవో డిఎస్పి అధికారులు చర్చించి వారి సమక్షంలో గ్రామ సభలు నిర్వహించా లని సూచించారు. భూములకు పరిహారాన్ని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రైతులకు చెల్లించటానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ స్నేహపూరిత వాతావరణంలో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నా రు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఐటిడిఏ పీఓ అపూర్వ భరత్, జిల్లా రెవి న్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు స్పెషల్ కలెక్టరు యస్.సరళ వందనం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తహా శీల్దార్లు డిప్యూటీ తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




## సుప్రీంకోర్టు జడ్జిల నుంచి గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్న లేఖ్య



**ఆలమూరు, సెప్టెంబర్ 06 (మీ వార్త ప్రతినిధి)** విశాఖపట్నం దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీలో బి ఏ ఎల్ ఎల్ బి అనర్స్ పూర్తి చేసుకున్న ఆలమూరు మండలం చెముడులంకకు చెందిన చెక్కా లేఖ్య సుప్రీంకోర్టు జడ్జిల చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకుంది.శుక్రవారం విశాఖపట్నం నోవాటెల్ హొటల్ లో జరిగిన ఈ వేడుకలకు హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు విచ్చేశారు. ప్రస్తుతం లేఖ్య ఢిల్లీ పార్లమెంటులో లెజిస్లేటివ్ అసిస్టెంట్ గా పనిచేస్తుంది. మెజిస్ట్రేట్ పరీక్షల్లో పాల్గొనేందుకు ఈ కోర్సు పూర్తి చేసుకున్న తరువాత రెండు సంవత్సరాలు గడువు ఉండాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో లేఖ్య అప్పటి వరకూ ఈ ఉద్యోగం చేపడుతుంది. చిన్నప్పటినుంచి లా కోర్సులు పై ఉన్న ఆసక్తితో ప్రతిష్టాత్మమైన ఈ నేషనల్ లా యూనివర్శిటీ సీటు దక్కించుకుని మెరుగైన ఫలితాలతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుంది. చెముడులంక శ్రీ సాయి మణికంఠ మెడికల్ స్టోర్స్ యజమాని చెక్కా నాగేశ్వరరావు(నాగు), సత్య దంపతుల కుమార్తె లేఖ్యను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## జనార్ధనస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

విశేషంగా ఆకట్టుకున్న స్వామివారి అలంకరణ



**ఆలమూరు, సెప్టెంబర్ 06,(మీ వార్త ప్రతినిధి)** ఆలమూరు శ్రీదేవి,భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి అలంకరణ భక్తులను విశేషంగా కట్టుకుంది. కలియుగం ఆరంభంలో నారద మహర్షి మానవులను కలి ప్రభావం నుంచి రక్షించడం కోసం గోదావరి తీరంలో నవ జనార్ధనులను ప్రతిష్టించారని, అందులో ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారిది నాలుగవ రూపంగా అర్చకులు తెలిపారు. అందుకోసం ఈ ఆలయానికి వరుసగా నాలుగు శనివారాలపాటు ఏతెంచి, నాలుగు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించిన వారికి ఈతి బాధలు ఉండవని అర్చకులు తెలియజేశారు.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## జిల్లా, అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులతో పటిష్టమైన నిఘా పెట్టాలి

రైతుల అవసరాలకు తగిన విధంగా పంపిణీ చేయాలి

ఎరువుల పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లాలో ఎరువుల లభ్యత సరఫరాలపై వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్



**ఏలూరు (మీ వార్త జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 6 :** ఏలూరు జిల్లా నుండి ఎరువులు ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా జిల్లా, అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటుచేసి పటిష్టమైన నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువుల లభ్యత, సరఫరాలపై శనివారం కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు నిల్వలు ఉన్నాయన్నారు. జిల్లాలోని సొసైటీలకు, డీలర్లకు రానున్న వారానికి అవసరమైన యూరియా, ఇతర ఎరువులను సరఫరా చేయడం జరిగిందని, వాటిని రైతుల అవసరాలకు తగిన విధంగా పంపిణీ చేయాలని, ఎరువుల పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలో ప్రస్తుత ఎరువుల నిల్వలు, రానున్న వారానికి అవసరమైన ఎరువుల వివరాలను మండల వ్యవసాయాధికారి వారీగా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు నిల్వలు ఉన్నాయని, రైతులు ఈ విషయంలో ఎటువంటి భయాందోళనలు పడకుండా, ఎరువులను పెద్దమొత్తంలో నిల్వలు ఉంచుకోకుండా ఉండేలా వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలోని అన్ని సొసైటీలలో కనీస ఎరువుల నిల్వలు ఉండేలా చూడాలన్నారు. ఎరువుల సరఫరాలో జిల్లాలో ఎక్కడైనా ఒకే రైతుకు అధిక మోతాదులో పంపిణీ చేసిన సంఘటనలను గుర్తిస్తే వెంటనే వాటిపై పూర్తిస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద పెద్దమొత్తంలో యూరియా నిల్వలు లేకుండా ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎరువుల సరఫరాలో ఎక్కడైనా లోపాలు జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా,డి సి వో శ్రీనివాస్, మార్క్ ఫెడ్ అధికారులు, మండల వ్యవసాయాధికారులు, టెలీకాన్ఫెరెన్స్ లో పాల్గొన్నారు .

# సమాజానికి మంచి సందేశాల వేదిక లఘు చిత్రాలు





**యువతలో సృజనాత్మకత, కొత్త ఆలోచనలు**

**జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయలఘు చలనచిత్రాల పోటీల వేడుకల్లో మంత్రి రామానాయుడు**

**పాలకొల్లు, సెప్టెంబర్ 6 ( మీ వార్త ప్రతినిధి )** సమాజంలో ప్రజలను చైతన్యపరిచి రుగ్మతలను ఎత్తిచూపుతూ పరిష్కార దిశగా మంచి సందేశాలకు లఘు చలన చిత్రాలు వేదికగా నిలుస్తున్నాయని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో శ్రీ రామచంద్ర మినీ గార్డెన్లో శనివారం జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నాలుగవ అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన పోటీల ప్రదర్శనలో లఘు చిత్రాలు అందర్నీ ఆకట్టుకోవడంతో పాటు ఆలోజింపచేసాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు పరిషత్ జాతీయ గౌరవ అధ్యక్షులు, మాజీ ఎంపీ చేగొండి వెంకట హరి రామ జోగయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి రామానాయుడు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు వినోదాన్ని లఘు చిత్రాలు అందిస్తున్నాయి అన్నారు.నిడివి తక్కువ గల లఘు చిత్రాలకుస్మార్ట్ ఫోన్లు వచ్చాక విపరీతమైన ఆదరణ పెరిగిందన్నారు.నేటి యువతలో దాగివున్న సృజనాత్మకతను, కొత్త ఆలోచనలను వెలికి తీసేందుకు లఘుచిత్రాలు దోహదపడుతున్నట్లు చెప్పారు.నేడు అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం తోడవడంతో ఎన్నో అద్భుత లఘు చిత్రాలను పోటా పోటీగా ఆవిష్కరిస్తున్నారన్నారు.లఘు చిత్రాల ద్వారా కొత్త దర్శకులతో పాటు, నటీనటులు తమ ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. కలలకు కళాకారులకు నిలయమైన పాలకొల్లు నుంచి తెలుగు చలనచిత్ర పరిశ్రమలో దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి నరసింహ రావు ఇలా ఎందరో రాణించారన్నారు. పాలకొల్లులో ఆధునిక సౌకర్యాలతో నిర్మితమవుతున్న బొండాడ వెంకటరాజు గుప్తా, ఎన్టీఆర్ కళాక్షేత్రం త్వరలో ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో లఘు చలనచిత్రాల పోటీ నిర్వహించడం అభినందనీయం అంటూ నిర్వహణ కార్యవర్గమును ప్రశంసించారు. పరిషత్తు జాతీయ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ లఘు చిత్రాల ప్రాముఖ్యతను వివరిస్తూ నాలుగేళ్లుగా అంతర్జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ జోగయ్య తో పాటు ఫిలింనగర్ కల్చరల్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరాజును విశేష సేవా భూషణ్ పురస్కారం, ప్రముఖ సినీ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ను విశేష ప్రతిభా పురస్కారం అందజేసి మంత్రి రామానాయుడు ఘనంగా సన్మానించారు. సంస్థ కార్యనిర్వహక అధ్యక్షుడు కేశిరాజు రాంప్రసాద్ మాట్లాడుతూ సంస్థ కార్యకలాపాలు వివరించారు. పాలకొల్లు ఏఎంసీ మాజీ చైర్మన్, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ది, సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, రాజేంద్ర కుమార్, పెనుమత్స కోటి రామచంద్రరాజు తదితరులు మాట్లాడారు. కార్యక్రమ సంధానకర్తలుగా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్పిఎన్ వర్మ, ఉపాధ్యక్షులు గుడాల హరిబాబు, సహాయ కార్యదర్శి రావూరి వెంకట అప్పారావు, ఏవీకే సుజాత, వంగ వంశీ లు వ్యవహరించారు. కార్యక్రమంలో ముత్యాల రామారావు, బొక్క రమాకాంత్, సోమంచి శ్రీనివాస శాస్త్రి,గొర్ల శ్రీనివాస్, చవ్వాకుల నరేష్ ముత్యాల శ్రీ వాత్సవ, కాలనాదభట్ల సుధీర్, ఇమ్మిడి రాజేష్, పెనుమత్స కేశవరాజు, బోళ్ళ శ్రీనివాస్, చిలుకూరి భీమన్న కసుకుర్తి నరేంద్ర, ధనాని సూర్యప్రకాష్, ప్రతాప్ రాజు, అల్లూరి పద్మ వర్మ, తదితరులు విజయవంతానికి కృషి చేశారు.

# ఎమ్మెల్యే బొలిశెట్టి పై అసత్య ప్రచారం తగదు

**మేము ఎవ్వరికీ ముడుపులు ఇవ్వలేదు**

**నష్టాలతో వ్యాపారం చేస్తున్నాం : మద్యం దుకాణం దారుల సంఘం ఆవేదన**



**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్ 06,( మీ వార్త ప్రతినిధి)** ఎలాంటి అవినీతి, లంచగొండితనం, అక్రమాలకు పాల్పడకుండా నీతి,నిజాయితీలతో, నిబద్ధతతో పని చేస్తున్న నిప్పులాంటి ఎమ్మెల్యే తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పై దుష్ప్రచారం చేయడం తగదని తాడేపల్లిగూడెం వైన్ డీలర్స్ అసోసియేషన్ ఖండించింది. ఇటీవల కొన్ని మాధ్యమాలు తాడేపల్లిగూడెంలో ఏదో జరిగిపోతుందంటూ, లక్షల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారంటూ లేనిపోని అభాండాలతో తప్పుడు కథనాలను ప్రసారం చేయడాన్ని వారంతా తీవ్రంగా ఖండించారు. మద్యం వ్యాపారులుగా తాము ఎవ్వరికీ ఏ ఒక్క రూపాయి కూడా ముడుపులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. నష్టాలను భరిస్తూ వ్యాపారాన్ని నెట్టుకొస్తున్నామన్నారు. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లో తామంతా ఉంటే మేమేదో ఎమ్మెల్యేకు ముడుపులు ఇచ్చామని, ఆయన మా దగ్గర వసూళ్లు చేస్తున్నారని అవాస్తవాలను ప్రసారం చేయడం చాలా దారుణమైన విషయమని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో తామంతా భయపడి వ్యాపారాలకు దూరంగా ఉన్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నో ఆశలతో ఆస్తులు తాకట్టు పెట్టి మద్యం వ్యాపారం లోకి వచ్చామన్నారు. అయితే ప్రభుత్వం కొన్ని షరతులతో 20 శాతం కమిషన్ అని జీవోలో పేర్కొందని, తామంతా అది గమనించకుండా వ్యాపారం చేయడానికి ముందుకు వచ్చామన్నారు. మొదట్లో 9.5 శాతం కమిషన్ మాత్రమే ప్రభుత్వం ఇచ్చిందని, ఆ తర్వాత నష్టాలు భరించలేకపోతున్నాం, కమిషన్ పెంచాలని కోరడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మరొక 5 శాతం కమిషన్ ను పెంచిందన్నారు. అయినప్పటికీ అన్ని రకాల బ్రాండ్ల మీద 14.5 శాతం కమీషన్ అమలు కావడం లేదని వైన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు తెలియజేశారు. ఎక్కువగా అమ్ముడయ్యే బ్రాండ్లకు తక్కువ కమిషన్, తక్కువగా అమ్ముడయ్యే బ్రాండ్ల మీద ఎక్కువ కమిషన్ పెట్టడంతో తామంతా తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రన్నింగ్ క్యాపిటల్, షాపులు మెయింటినెన్స్ చాలా కష్టతరం అయిపోతుంది అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కంగారు పడకండి, జాగ్రత్తగా చేసుకోండి అంటూ తమకు మనోధైర్యాన్ని కల్పించి ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న రోజుల్లో తమకు న్యాయం చేస్తారని నమ్మకంతో ఉన్నామన్నారు. గత ఏడాది కాలంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఏనాడు కూడా పిలిచి ఒక రూపాయి అడిగింది లేదన్నారు. అలాగే తాము కూడా ఎమ్మెల్యే కి గాని, వేరే ఎవరికీ కానీ ఒక రూపాయి కూడా ఇచ్చింది లేదని వైన్ డీలర్స్ స్పష్టం చేశారు. వైకాపా ప్రభుత్వం హయంలో ఐదేళ్ల పాటు తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం అవినీతితో భ్రష్టు పట్టిపోయింది అన్నారు. అలాంటిది బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచాక ఎటువంటి అవినీతి లేదని, నీతివంతమైన పరిపాలన కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. అభివృద్ధిలో నియోజకవర్గాన్ని ఎంతో వేగంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముందుకు తీసుకు వెళుతున్నారన్నారు. ప్రభుత్వంలో నిధులు లేకపోయినా దాతలను ప్రోత్సహించి విరాళాలు సేకరించి పెండింగ్ ప్రాజెక్టులను కూడా ఎమ్మెల్యే శ్రీనివాస్ పూర్తి చేస్తున్నారన్నారు. స్విమ్మింగ్ పూలు, ఇండోర్ స్టేడియం, జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ అభివృద్ధి పనులతో పాటు క్రికెట్ స్టేడియం, రైతు బజార్, టౌన్ హాల్ వంటి అభివృద్ధి పనులు చేయడానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పటిష్టమైన ప్రణాళికలతో నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు అన్నారు. అటువంటి ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణలతో అవాస్తవాలు ప్రచారం చేయడం తగదని వైన్ డీలర్స్ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. ఈ విలేకరుల సమావేశంలో వైన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు కిలపర్తి వెంకట్రావు, బడుగు వెంకటేశ్వరరావు (పెద్ద) నున్న ఆనంద్, పంతం శేఖర్, మారిశెట్టి పోతురాజు ద్వారంపూడి వేణుగోపాల్ రెడ్డి, బండారు వెంకటరావు నరాలశెట్టి సంతోష్, చిటకన రామకృష్ణ, సిద్ధా వీర్రాజు మిద్దె ఆదినారాయణ చిరంజీవి ఆచారి అప్పారావు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైకార్ చైర్మన్ బొరగం మరియు పార్టీ నేతలు

**పోలవరం (మీ వార్త ప్రతినిధి)సెప్టెంబర్,6:** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆయన నివాసంలో పోలవరం నియోజకవర్గ సమస్యలపై శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు, పార్టీ నేతలతో కలిసి అభివృద్ధి అంశాలను వివరించారు.ఈ సందర్భంగా పోలవరం ఏజెన్సీ ప్రాంతంలో రహదారులు, త్రాగునీరు, విద్య, వైద్యం వంటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా జీవో నెంబర్ 3పై ప్రజల్లో ఉన్న అనుమానాలను తొలగించాల్సిన అవసరాన్ని వివరించారు.మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలో జీవో నెంబర్ 3పై స్పష్టత వస్తుందని, పోలవరం నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని భరోసా నిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వర రావు, బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు పారేపల్లిరామారావు, రమేష్, జిల్లా అధికార ప్రతినిధి సోయం గౌతమ్ తదితరులు




## పీహెచ్ సీల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

**అడిషనల్ డీఎంహెచ్ఓ సుమలత వెల్లడి.**



**ఆలమూరు, సెప్టెంబర్ 06,(మీ వార్త ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ అవార్డు సాధనకు కృషి చేయాలని కొత్తపేట అడిషనల్ డీఎంహెచ్ఓ ఎం.సుమలత అన్నారు. పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్య, ఆరోగ్య సేవలు అందిస్తున్న తీరును స్థానిక రోగులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్ సీ పరిసరాల పరిశుభ్రతను స్వయంగా ఆమె పరిశీలించారు. అలాగే రికార్డులను పరిశీలించి వైద్యాధికారులు డి.సాయికిశోర్, కె.బాగ్యశ్రీకి పలు సూచనలు, సలహాలు అందజేసారు. సంపూర్ణ పారిశుద్ధ్యంలో ప్రత్యేకను నిలుపుకున్న డివిజన్ పరిధిలోని ఒక పీహెచ్ సీకి వచ్చే నెల అక్టోబర్ రెండున గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ అవార్డును ప్రధానం చేయనున్నట్లు అడిషనల్ డీఎంహెచ్ఓ సుమలత పేర్కొన్నారు. సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, హెచ్ఈఓ ఏవివి రాజా, సూపర్వైజర్ ఎం.ముద్రగడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాలి



**ఆలమూరు, సెప్టెంబర్ 06,(మీ వార్త ప్రతినిధి)** వైఎస్ఆర్సీపీ ప్రజా ప్రతినిధులు అందరూ రెట్టించిన ఉత్సాహం నింపాలని ఆపార్టీ యువనేత దేవినేని అవినాష్ అన్నారు. రావులపాలెం మండలం లోని గోపాలపురంలో ఆయన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని శనివారం ఆయన మర్యాద పూర్వకంగా కలిసి కాసేపు ముచ్చటించారు. ఈసందర్భంగా గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు యువనేత అవినాష్ కలిశారు. ఆలమూరు మండలంలో అనునిత్యం చేస్తున్న సేవా, సామాజిక కార్యక్రమాలను తెలుసుకున్న యువనేత అవినాష్ ఈసదర్భంగా సర్పంచ్ రాంబాబును అభినందించారు. అందరం సమిష్టిగా కృషి చేసి పార్టీ అధినేత వైయస్ జగన్ ను మరోసారి అధికారం లోకి తీసుకు వద్దామని భరోసా కల్పించారు.

## మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

**వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తమ్మన పిలుపు**



**ఆలమూరు, సెప్టెంబర్ 06,(మీ వార్త ప్రతినిధి)** ఆలమూరులోని శ్రీవినాయక కన్వెషన్‌లో ఈనెల 26న నిర్వహించబోయే వైఎస్సార్‌సీసీపీ మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు పిలుపునిచ్చారు. స్థానిక కన్వెషన్ హాలులో గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశానికి ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 26న నిర్వహించనున్న పార్టీ సమావేశానికి అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలపునిచ్చారు. ఈసందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడంతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయిలో పార్టీ పదవులు పొందిన నాయకులను ఘనంగా సత్కరించనున్నట్లు మండల కన్వీనర్ తమ్మన తెలిపారు.అలాగే ఏడాది కాలంలో అధికార కూటమి పార్టీ పాలన పరంగా విఫలమైన తీరును ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులందరూ సమాయత్తం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ మండలస్థాయి సమావేశానికి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి,జిల్లా పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొంటారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు యనమదల నాగేశ్వరరావు,నామాల శ్రీనివాసు, నాంద్ర నాగమోహన్‌రెడ్డి, నాతి కుమార్‌రాజా, గుణ్ణం రాంబాబు, కోలా నాని, నాయుడు ప్రసాద్, చామకూరి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# కె.జగన్నాధపురం లో ఘనంగా వినాయక నిమజ్జనం





**ఆకట్టుకున్న వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు**

**అమలాపురం,మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 6**
అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం గ్రామంలో వినాయక నవరాత్రుల మహోత్సవాలు చివరి రోజు సందర్భంగా శనివారం పలు మండపాల వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం వైభవంగా జరుగుతున్నాయి. గుత్తులవారిపాలెం లో ఉన్న సిద్ధి వినాయకుని ఆలయం వద్ద నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన లడ్డు వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేలంలో డాక్టర్ గుత్తుల సాయి కిరణ్ రూ.51వేలకు లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాయి కిరణ్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామంలోని వీవర్స్ కాలనీ లో ఉన్న సిద్ధి వినాయకుని ఊరేగింపు సాంప్రదాయ బద్ధంగా శివుడు, పార్వతి వేషధారణతో మధ్యలో వినాయక విగ్రహం పెట్టి ఊరేగించారు. ఈ వేషధారణలు భక్తులను, గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే యువ గణపతి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తీన్ మార్ కి యువత కేరింతలు కొట్టారు. అంగరంగ వైభవంగా నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు జరిగాయి.

# వైన్ డీలర్స్ ప్రెస్ మీట్ లో మారిశెట్టి పోతురాజు నోటి దురుసు వ్యాఖ్యలు

**జర్నలిస్టుల తీవ్ర నిరసన**
**క్షమాపణతో సర్దుమణిగిన వివాదం**



**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్ 06 (మీ వార్త ప్రతినిధి )**
తాడేపల్లిగూడెం వైన్ డీలర్స్ అసోసియేషన్ ప్రెస్ మీట్ లో మారిశెట్టి పోతురాజు మాట్లాడుతూ విలేకరులను ఉద్దేశించి చేసిన నోటి దురుసు వ్యాఖ్యలు పెద్ద దుమారాన్ని రేపాయి. సమావేశం ఒక్కసారిగా రసాభసగా మారి తీవ్ర అలజడితో కలకలం సృష్టించింది. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పరిస్థితులపై రెండు రోజుల క్రితం ఒక యూట్యూబ్ ఛానల్ లోనూ,మరొక ఎలక్ట్రానిక్ మీడియా చానల్ లోనూ వ్యతిరేక కథనాలు వచ్చాయి. వీటిని ఖండిస్తూ వైన్ డీలర్స్ అసోసియేషన్ పట్టణంలోని ఎం.వి.ఆర్. గ్రాండ్ లో శనివారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఇందులో పలువురు ఆ కథనాలు అవాస్తవాలంటూ తీవ్రంగా ఖండించారు. దీంతో పాటు మద్యం వ్యాపారంలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. అనంతరం మద్యం వ్యాపార భాగస్వాముల్లో ఒకరైన మారిశెట్టి పోతురాజు మాట్లాడుతూ మీడియాను ఉద్దేశించి తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు.దీంతో ఒక్కసారిగా అక్కడ ఉన్న విలేకరులంతా తీవ్రంగా ఖండిస్తూ అభ్యంతరం వ్యక్తం చేశారు. లోగోలు అన్ని తీసేసి ప్రెస్ మీట్ ను బాయ్ కాట్ చేశారు. పోతురాజు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ విలేకరులు గట్టిగా నినాదాలు చేశారు. దీంతో కొంతమంది వైన్ డీలర్స్ ప్రముఖులు విలేకరుల వద్దకు వచ్చి తప్పు జరిగిపోయింది...అంటూ సముదాయించడానికి ప్రయత్నించారు. అయినప్పటికీ విలేకరులు ఎక్కడా తగ్గకపోవడంతో చివరకు మారిశెట్టి పోతురాజు జరిగిన దానికి విలేకరులకు క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి గజపతి ప్రసాద్ అందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ విలేకరుల ను ఉద్దేశించి నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరైనది కాదని ఖండించారు. ఏదైనా ఒక ఛానల్లో వ్యతిరేక వార్త వస్తే అదే ఛానల్ కు ఖండన ఇవ్వాలి తప్ప, అందరిని పిలిచి ఇలా అవమానించడం తగదని తప్పుపట్టారు. తాడేపల్లిగూడెం విలేకరులకు ఎంతో చరిత్ర ఉందని గుర్తు చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్ సచివాలయంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రెస్ మీట్ ను సైతం తాడేపల్లిగూడెం విలేకరులకు మద్దతుగా బాయ్ కాట్ చేసిన చరిత్ర ఉందన్నారు. తాడేపల్లిగూడెం విలేకరులకు ఇక్కడ క్షమాపణ చెప్పాక, అక్కడ హైదరాబాదులో ప్రెస్ మీట్ జరిగిందని అటువంటి ఘనమైన చరిత్ర తాడేపల్లిగూడెం ప్రెస్ కు ఉందని వివరించారు. చివరకు క్షమాపణతో వివాదం సర్దుమనిగి అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# జిఎస్టీ తగ్గింపు పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపశమనం

**మోడీ, నిర్మలా సీతారామన్ లకు ధన్యవాదాలు**
**మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్**





**అమలాపురం,మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 6** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన జీఎస్టీ తగ్గింపు పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు అనేక రకాలుగా ఉపశమనం కలిగిస్తుందని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి నల్లా పవన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం అమలాపురం జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ 2000 వ సంవత్సరంలో అప్పటి ప్రధాని వాజ్పేయి జిఎస్టి అమల్లోకి తీసుకు వద్దామని అనేక రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కమిటీలు వేసి ఎట్టకేలకు 2017జూలై 1 నుంచి ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ ని అమల్లోకి తీసుకొచ్చారన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశాన్ని ఏకీకృత భారత దేశంగా చేయాలని ఎన్నో కళలుగన్నారని అందులో ఇది కూడా వర్తిస్తుందని అన్నారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ఈనెల 22 నుంచి అమలు అయ్యేలా వినూత్నంగా ఎక్కువ మొత్తంలో జీఎస్టీ తగ్గించేలా తగ్గింపు చేశారన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు పొందాలంటే చదువుకోవాలని ఉద్దేశంతో వారి చదువుకి ఉపయోగపడే బుక్స్, పెన్స్, పెన్సిల్స్, రబ్బర్లు లాంటి స్టేషనరీ మీద జీరో పర్సెంట్ జీఎస్టీ చేశారన్నారు. ప్రతి వ్యక్తి కూడా ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయడం జరుగుతుందని, వాటి కొనుగోలుపై ప్రతి వాహనంపై 10,000 నుంచి 13,000 వరకు తగ్గించడం జరుగుతుందని, మహిళలు ఇంట్లో వాడే గృహోపకరణాలు అనగా ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్ లు, మిక్సీలు, గ్రైండర్ ల మీద భారీగా తగ్గించడం జరిగిందని, అలాగే ఆరోగ్యానికి సంబంధించిన క్యాన్సర్ లాంటి కొన్ని రకాల ప్రాణాంతకమైన జబ్బులకు వాడే మందులు మీద జీరో పర్సెంట్ ట్యాక్స్ తగ్గించడం జరిగిందని, కొన్ని మందుల మీద 12 శాతం నుంచి 5 శాతానికి పన్ను తగ్గించడం జరిగిందన్నారు. ఆరోగ్య భీమాకు సంబంధించిన పన్నులు కూడా జీరో కి చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ పనిముట్లు మీద 18 నుంచి 5 శాతానికి పన్ను తగ్గించడం జరిగింది, పాలు, పన్నీరు మీద జీరో పర్సన్ టాక్స్ చేయడం జరిగింది అన్నారు. అలాగే ప్రతీ దాని మీద టాక్స్ తగ్గించి ఆత్మ నిర్భర భారత్ అనే దానిని తీసుకుని భారత్లో తయారైన వస్తువులే మన దేశం వాళ్లే కొనాలనే ఉద్దేశంతోనే తీసుకు రావడం జరిగిందని అన్నారు. ఇవన్నీ కూడా కేవలం ప్రకటన వరకే మాత్రమే పరిమితం కాదని సెప్టెంబర్ 22వ తారీకు నుంచి అమల్లోకి వస్తున్నాయని నిర్మల సీతారామన్ స్పష్టం చేశారని అన్నారు. సందర్భంగా నిర్మల సీతారామన్ కి, ప్రధాని నరేంద్ర మోడీకి ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ తరఫునుంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అయ్యల భాషా,పావులూరి వెంకట్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు ,బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా బట్టిపై దాడులు నిర్వహించిన ఎస్సై షరీఫ్..



**దేవీపట్నం,సెప్టెంబర్ 06(మీ వార్త ప్రతినిధి):** దేవీపట్నం మండలం అంగుళూరు గ్రామ శివారులో అందిన సమాచారం మేరకు ఎస్సై షరీఫ్ తన బృందంతో కలిసి నాటుసారా బట్టిపై దాడులు నిర్వహించి 15లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకుని 100లీటర్లు నాటుసారా కాపుకి సిద్ధంగా ఉంచిన పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసారు. ఘటన స్థలంలో ఒక వ్యక్తి ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రంపచోడవరం కోర్టులో హాజరుపరచి రిమాండ్ కి పంపిచినట్లు తెలిపారు. మండలంలోని ఎవరైనా నాటుసారా అమ్మిన, తయారుచేసిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆరుగొలను ఏపీ ఎస్.డబ్ల్యూ.ఆర్ స్కూల్ పిజిటి సస్పెన్షన్..



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ :6 ( మీ వార్త ప్రతినిధి )**తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను -2 ( పెద్ద తాడేపల్లి) ఆంధ్ర ప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ బ్యాక్ పైపర్ బ్యాండ్ విద్యార్థుల బృందాన్ని పాఠశాల జరుగుచున్న రోజుల్లో పై అధికారుల అనుమతి లేకుండా నరసాపురంలోని ఒక ప్రైవేటు కళాశాల కార్యక్రమానికి బాధ్యత రాహిత్యంగా పంపడంపై ఏపీ ఎస్.డబ్ల్యూ.ఆర్ స్కూల్ పిజిటి భీమడోలు రాజారావును విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. అలాగే జిల్లా కోఆర్డినేటర్ ఉమా కుమారి కి షోకాజ్ నోటీసు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.ఇటువంటి చర్యకు పాల్పడినందుకు సంజాయిషీని వెంటనే సమర్పించాలని ఆదేశించారు.

## గ్రామ సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**ప్రభుత్వం అస్తవ్యస్త నిర్ణయాలను ఉపసంహరించు కాకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక.**




**ఆలమూరు, సెప్టెంబర్ 06,(మీ వార్త ప్రతినిధి)** రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ( ఏపి విఎస్ డబ్ల్యు ఈ జేఏసి ) ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లోని సచివాలయ ఉద్యోగులు అందరూ ప్రభుత్వం తీసుకుంటున్న అస్తవ్యస్త నిర్ణయాలను, అనవసర యాప్ లను తొలగించాలని కోరుతూ తమ నిరసన తెలియ జేశారు. అందులో భాగంగా అసచివాలయ ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజర య్యారు. మధ్యాన్న భోజనం విరామ సమయంలో ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఏ రాజు కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసారు. అలాగే తొలుత ఆయా గ్రామ సచివాలయాల వద్ద తాము ఎదుర్కొంటున్న బాధలను వివరిస్తూ రూపొందించిన పత్రంపై ఉద్యోగులందరూ సంతకాలు చేసి గ్రామ కార్యదర్శులకు అందజేసారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల వ్యతిరేక వైఖరిని ప్రభుత్వం విడానాడకుంటే భవిష్యత్ నిరసన కార్యక్రమాన్ని ప్రకటిస్తామని వారు హెచ్చరించారు.

## బండారు లంక బాల గణపతి యువజన సంఘం 75 వ వార్షికోత్సవం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో లడ్డు వేలం పాట అత్యధికం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వూ టుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి**



**(బండారు లంక మీ వార్త విలేఖరి సెప్టెంబర్ 6)** అమలాపురం రూరల్ బండారులంక గ్రామం ఊటుకూరి వారి వీధిలో శ్రీ బాలగణపతి యువజన సంఘం 75వ వార్షికోత్సవం సందర్భంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శనివారం స్వామి లడ్డూ ప్రసాదం వేలం కార్యక్రమం రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సమక్షంలో, కమిటీ సభ్యుల పర్యవేక్షణ లో జరిగింది. లడ్డూ ను వేలం పాటలో రూ.50,116 లు పాడిన బండారులంక కు చెందిన మట్టపర్తి హిమ వెంకట్ శ్రీ సాయి దంపతులు ను సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో బళ్ల వెంకటేశ్వర రావు, పిచ్చిక నాగరాజు, లక్కింశెట్టి సుబ్రహ్మణ్యం, బాసిన మోహనరావు,కొండా శ్రీను, వాసా దొరబాబు, కొండా బ్రహ్మానందం, గుంటు సోమశేఖర్, బళ్ల శ్రీనివాస చక్రవర్తి తదితర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంతోనే అన్నదాతలకు మేలు





**ఘనంగా కోలంక సహకార సంఘం కమిటీ ప్రమాణ స్వీకారం**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్**

**కాజులూరు, సెప్టెంబర్ 6 ( మీ వార్త ప్రతినిధి)** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసిఎస్ )ల ద్వారా అన్నదాతలకు మేలు జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం కోలంక సహకార పరపతి సంఘంకు నియమితులైన నూతన పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ (త్రీ మెన్ కమిటీ) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ గా బొండా వెంకట నరసింహా నాయుడు, సభ్యులుగా గుబ్బల కృష్ణమూర్తి, మేడిశెట్టి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పి ఎ సి ఎస్ ల పనితీరు రైతులకు అందుబాటులో లేకుండా పోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలకు పునర్జీవం తీసుకొచ్చి పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ. 48వేల 402 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలిచిందన్నారు. రైతుల సంక్షేమం, వారి ఆర్థిక పరిపుష్టికి సహకార సంఘాలు దోహదపడతాయన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 90 శాతం మేర హామీలను నెరవేర్చామని ,పి ఎ సి ఎస్ ల మెరుగైన పనితీరుతో అన్నదాతలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# పెడన బంటుమిల్లి మండలం మణి మేశ్వరం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, కేఎల్ సంపు రైతు సేవా కేంద్రం భవన నిర్మాణాల ప్రారంభోత్సవం





**ఎమ్మెల్యే కాగిత**

**(బంటుమిల్లి మీ వార్త విలేఖరి సెప్టెంబర్ 6)** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం మణిమేశ్వరం గ్రామంలో 60 సంపు, మరియు రూ 43.60 లక్షల విలువగల గ్రామ పంచాయితీ భవనం, మరియు రూ. 23.94 లక్షల విలువగల రైతు సేవా కేంద్ర భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో బస్సుల్లో మహిళలు పూర్తిగా ఉచితంగా ప్రయాణించేందుకు స్త్రీ శక్తి పథకం అమలు చేయబడింది మన కూటమి ప్రభుత్వం. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, ప్రజల జీవితాల్లో భద్రత, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, అమరావతి - పోలవరం, అభివృద్ధి కార్యక్రమాలు, ఇవ్వని కూటమి ప్రభుత్వం పాలన విజయానికి నిదర్శనం అని అన్నారు. అలాగే 204 అన్నా క్యాంటీన్లు, ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4000, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఫస్ట్ క్లాస్ నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు తల్లికి వందనం, రోడ్లు గుంతలు పూడిక, భవిష్యత్తు ప్రణాళికలు, భర్త చనిపోయిన వారికి భాగస్వామి భార్యకు 4000, మెగా డీఎస్సీ, నాణ్యమైన కంపెనీల ద్వారా యువతకు భవిష్యత్తు అని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధన తో ముందుకు వెళ్లాలిలివిద్యార్థుల కు ప్రధాన ఆయుధం వారి మైండ్ సెట్ మాత్రమే



**ఎమ్మెల్యే రోషన్ కుమార్**

**చింతలపూడి (మీ వార్త విలేఖరి) సెప్టెంబర్ 6**బీగర్ల్స్ హై స్కూల్ ఆవరణలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాటూరి చక్రధరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అయన సతీమణి విజయ సొంగా అనంతరం వక్తలు మాట్లాడారు విద్యార్డులు నృత్య రూపకం ద్వారా టీచర్ వాల్యూ గురించి చూపించారు, విజయ సొంగా మరియు శాసన సభ్యులు కలసి విద్యార్థుల కు నోట్ బుక్స్ పంపిణి చేశారు, ఉత్తమ ఉపాధ్యాయులకు రోషన్ కుమార్ దంపతులు సన్మానం చేశారు ఉన్నతమైన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగినప్పుడే విద్యార్థి జీవితం సంతోషం గా ఉండాలని ఉపాధ్యాయులు అందరూ కలసి శాసన సభ్యుల వారి దంపతులకు సన్మానం చేశారు, కార్యక్రమ అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యే దంపతులతో సెల్ఫీ లు దిగారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు,

## మచిలీపట్నం,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అన్నదాత పోరు పోస్టర్ ని ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి, మాజీ మంత్రి, ఇన్చార్జులు




**(మచిలీపట్నం మీ వార్త విలేఖరి సెప్టెంబర్ 6)** బిఅన్నదాత పోరు పోస్టర్ని ఆవిష్కరించిన సింహాద్రి రమేష్ గారు పేర్ని కిట్టు, ఉప్పాల రాము, మచిలీపట్నం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మన మాజీ ముఖ్యమంత్రివర్యులు మన ప్రియతమ నేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈనెల 09 తారీఖున జరగబోవు అన్నదాత పోరు కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించి ఆ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరిన పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ ఉప్పాల రాము..ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ సింహాద్రి రమేష్ , మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ పేర్ని కిట్టు గారు, మచిలీపట్నం మరియు పెడన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## జంగారెడ్డిగూడెంలో కోడి వ్యర్థాలు పై దుష్ప్రచారాని మానుకోండి ..!



**జంగారెడ్డిగూడెం ( మీ వార్త విలేఖరి) సెప్టెంబర్ 6** పట్టణంలో చికెన్ దుకాణాల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎర్ర అప్పారావు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రెసిడెంట్ ఎర్ర అప్పారావు మాట్లాడుతూ సంబంధం లేని వ్యక్తులు కోడి వ్యర్థాలు అమ్ముకుంటున్నామని ఫేస్బుక్ వాట్సప్ సోషల్ మీడియా ఆధారంగా దుష్ప్రచారానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు ప్రజల ఆరోగ్యం ముఖ్యమని చికెను దుకాణాలు కేవలం తాజా చికెన్ మాత్రమే అమ్ముతారని ప్రజల ఆరోగ్యం ముఖ్యమని ఆయన తెలిపారు కోడి వ్యర్థాలపై కొంతమంది వాళ్ల స్వలాభాల కోసం ఒక కమ్యూనిస్టు నాయకుడు పావుగా వాడుకున్నారని మాకు అధికారుల నుండి గాని నాయకుల నుండి కానీ ఎటువంటి ఒత్తిడి లేదని స్వచ్ఛందంగా మా పని మేము చేస్తున్నామని మాలో ఐక్యత పోగొట్టడానికే ఈ విధంగా చేస్తున్నారని ఇంకొకసారి మా వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చికెన్ దుకాణాల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎర్ర అప్పారావు తెలిపారు ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ బాలకృష్ణ భాస్కర్ బాబురావు నూకరాజు షేక్ శిలార్ చికెన్ దుకాణాల యజమానులు పాల్గొన్నారు

## సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పిలుపు.**

**ఎటపాక,సెప్టెంబర్ 06, మీ వార్త ప్రతినిధి:** అల్లూరి జిల్లా, భవిష్యత్ పోరాటలకు దిక్సూచిగా, కార్మికులపై వస్తున్న నిర్బంధాలు ఎదుర్కొనేందుకు, కార్మిక వ్యతిరేక కేంద్ర రాష్ట్ర విధానాలపై సమర శంఖం పూరించేందుకు డిసెంబర్ 31 నుండి జనవరి 4వరకు విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పిలుపునిచ్చారు.ఎటపాకలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఎటపాక ప్రాజెక్ట్ మహాసభ కే విజయ్ కుమారి, జి సుశీల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పల్లపు వెంకట్ మాట్లాడుతూ దేశంలో కార్మికులకు రైతులకు వ్యవసాయ కూలీలకు ఉద్యోగులకు నష్టదాయకమైన విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూల విధానాలను ముందుకు తీసుకొచ్చి దేశాన్ని తాకట్టు పెడుతున్నారని దేశ సంపదను కొంతమందికి దోచి పెడుతున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 42 రోజులపాటు అంగన్వాడీలో పోరాటం చేసి అనేక విజయాలు సాధించుకున్నారని, భవిష్యత్తులో అదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన కోరారు. అనంతరం ఎటపాక ప్రాజెక్ట్ మహాసభ 25 మందితో నూతన కమిటీని ఎన్నుకుంది. ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులుగా జి సుశీల, బి సూర్యకుమారి, కోశాధికారిగా కే విజయకుమారి, ఉపాధ్యక్షులుగా మనీశ్వరి, వెంకటేశ్వరమ్మ, సహాయ కార్యదర్శిగా వి మాధవి,ఎన్ వెంకట రమణ లను మహాసభలో ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి, నిర్మల కోశాధికారి రామలక్ష్మి , సిఐటియు జిల్లా నాయకులు ఐ.వి., ఎటపాక మండల నాయకులు పి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన వీరమహిళాలా ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం



**చింతూరు,సెప్టెంబర్ 06 మీ వార్త ప్రతినిధి ::** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు చింతూరు లో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని లచ్చిగూడెం పంచాయతీ కొత్తూరు గ్రామం లోని నిరుపేద మహిళలకు నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కూర్ల రాజశేఖర్ రెడ్డి సలహా మేరకు జనసేన నాయకురాలు తీగల కవిత అధ్యక్షతన రంపచోడవరం నియోజకవర్గం వీర మహిళా భూముల విశాలాక్షి ఆధ్వర్యంలో సుమారు 70మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో చింతూరు మండలం ఉపాధ్యక్షులు తీగల రవి పెరుమాళ్ళ శివ, ప్రధాన కార్యదర్శి బేడే సతీష్ కారం కిరణ్, రాజు లక్ష్మయ్య, పవన్ వెంకటేష్ ప్రసాద్. నాగేంద్ర బాబు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైయస్ అవార్డు అందుకున్న జడ్పీటిసి హేమ కుమారికి బుట్టాయిగూడెం మండలం సర్పంచులు ఘన సన్మానం



**పోలవరం(మీ వార్త ప్రతినిధి)సెప్టెంబర్,6:**స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అవార్డు అందుకున్న పోలవరం మండలం జడ్పీటీసీ కలుం హేమ కుమారిను బుట్టాయిగూడెం మండలం 14 గ్రామపంచాయతీల సర్పంచులు శనివారం ఆమె నివాసంలో ఘనంగా సన్మానించారు.ఇటీవల కాలంలో త్రివేణి సంగమం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజా రమణ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న హేమ కుమారి దంపతులకు సర్పంచులు శాలువాతో ఘన సన్మానం చేసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచులు మాట్లాడుతూ, పోలవరం మండలం అభివృద్ధి కోసం హేమ కుమారి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, ఈ అవార్డు దానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ప్రజా సేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రైతులకు యూరియా అందుబాటులో ఉంది




**జంగారెడ్డిగూడెం ( మీ వార్త విలేఖరి) సెప్టెంబర్ 6** జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం సొసైటీలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నట్లు సొసైటీ ప్రెసిడెంట్ పారేపల్లి మణిబాబు తెలిపారు యూరియా కోసం ఏ రైతు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని రైతులకు కావలసిన యూరియా నిలవ ఉందని శనివారం సొసైటీ గోడౌన్ను సందర్శించిన ఆయన మాట్లాడారు రైతులు ఆందోళన చెందవద్దన్నారు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ యూరియా నిల్వల కోసం తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు

# ప్రజలందరినీ చల్లగా చూడాలయ్యా గణపయ్య





గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**(గుడివాడ మీ వార్త విలేఖరి సెప్టెంబర్ 6)** గణపతి నిమజ్జన ఊరేగింపులో కూటమి నేతలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో... శోభాయమానంగా జరిగిన నిమజ్జన ఊరేగింపు గుడివాడ ఆధ్యాత్మిక వైభవాన్ని చాటి చెప్పేలా.... స్వామివారి ఊరేగింపులు జరగడం సంతోషకరం గుడివాడ సెప్టెంబర్ 06: గుడుల వాడ గుడివాడలో వాడవాడలో శ్రీ గణపతి నవరాత్ర మహోత్సవాలు వాడవాడల ఎంతో వైభవంగా ముగిసి శోభాయ మానంగా స్వామివారి నిమజ్జన ఊరేగింపులు జరగడం సంతోషకరమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు... ప్రజలందరినీ స్వామి వారు చల్లగా చూడాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంగణంలోని శ్రీ వినాయక స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్రుల మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు... వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు రథంపైకి ఎక్కించారు. ఊరేగింపులో గణపతి నవరాత్రుల రిబ్బన్ ను నుదుటున కట్టుకొని ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. శక్తి వేషాలు, తీన్మార్ డబ్బులు, చిత్ర విచిత్ర వేషాలు, కేరళ వాయిద్యాలు, డీజే శబ్దాలు మధ్య పట్టణంలోని అన్ని ప్రధాన రహదారుల గుండా జరిగిన ఊరేగింపు పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... స్వామివారి ఆశీస్సులతో వాడవాడల గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవోపేతంగా ముగిశాయని,గణపయ్యకు వీడ్కోలు పలుకుతూ... గుడివాడ వైభవాన్ని చాటి చెప్పేలా శోభాయ మానంగా స్వామివారి నిమర్జన ఊరేగింపులు జరగడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న ఊరేగింపు వేడుకల్లో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.ముందుగా మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి నిమజ్జన ఊరేగింపును పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు.ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, వేలాదిగా భక్తులు, నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు.

## సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పిలుపు.






**ఎటపాక,సెప్టెంబర్ 06, మీ వార్త ప్రతినిధి:** అల్లూరి జిల్లా, భవిష్యత్ పోరాటలకు దిక్సూచిగా, కార్మికులపై వస్తున్న నిర్బంధాలు ఎదుర్కొనేందుకు, కార్మిక వ్యతిరేక కేంద్ర రాష్ట్ర విధానాలపై సమర శంఖం పూరించేందుకు డిసెంబర్ 31 నుండి జనవరి 4వరకు విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పిలుపునిచ్చారు.ఎటపాకలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఎటపాక ప్రాజెక్ట్ మహాసభ కే విజయ్ కుమారి, జి సుశీల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పల్లపు వెంకట్ మాట్లాడుతూ దేశంలో కార్మికులకు రైతులకు వ్యవసాయ కూలీలకు ఉద్యోగులకు నష్టదాయకమైన విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూల విధానాలను ముందుకు తీసుకొచ్చి దేశాన్ని తాకట్టు పెడుతున్నారని దేశ సంపదను కొంతమందికి దోచి పెడుతున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 42 రోజులపాటు అంగన్వాడీలో పోరాటం చేసి అనేక విజయాలు సాధించుకున్నారని, భవిష్యత్తులో అదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన కోరారు. అనంతరం ఎటపాక ప్రాజెక్ట్ మహాసభ 25 మందితో నూతన కమిటీని ఎన్నుకుంది. ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులుగా జి సుశీల, బి సూర్యకుమారి, కోశాధికారిగా కే విజయకుమారి, ఉపాధ్యక్షులుగా మనీశ్వరి, వెంకటేశ్వరమ్మ, సహాయ కార్యదర్శిగా వి మాధవి,ఎన్ వెంకట రమణ లను మహాసభలో ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి, నిర్మల కోశాధికారి రామలక్ష్మి , సిఐటియు జిల్లా నాయకులు ఐ.వి., ఎటపాక మండల నాయకులు పి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన వైసీపీ నేత జెట్టి గురునాధం..!



**జంగారెడ్డిగూడెం (మీ వార్త విలేఖరి)సెప్టెంబర్ 6** రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి శనివారం రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి బెయిల్పై విడుదలయ్యారు. మచిలీపట్నం పార్లమెంటు పరిశీలకులు జెట్టి గురునాథరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షులు కర్పూరం గవరయ్యగుప్త, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు...!

## దెందులూరు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరీక్ష కేంద్రాకు ఏర్పాట్లను పర్యవేక్షణ చేసిన ఎమ్మార్వో సుమతి ..!



**దెందులూరు ( మీ వార్త విలేఖరి)సెప్టెంబర్ 6** దెందులూరు ఎమ్మార్వో శనివారం గోపన్నపాలెం హేలపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కాలేజీని పరిశీలించారు. రేపు ఆదివారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పరీక్షలు జరుగుతాయన్నారు. 600 మంది హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణపై తగు సూచనలు అందించారు. డిప్యూటీ తహసీల్దార్ సిబ్బంది హాజరయ్యారు.

## వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు ఈరోజు రైల్వే క్లెయిమ్ ట్రిబ్యునల్, సికింద్రాబాద్ బెంచ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, శ్రీ .ప్రదీప్ కుమార్ సతీ సమేతముగా దర్శనం

**(గుడ్లవల్లేరు మీ వార్త విలేఖరి సెప్టెంబర్ 6)** కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు ఈరోజు ఉదయం రైల్వే క్లెయిమ్ ట్రిబ్యునల్, సికింద్రాబాద్ బెంచ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, శ్రీ ప్రదీప్ కుమార్ గారు సతీ సమేతముగా శ్రీ కొండాలమ్మ అమ్మవారిని ధర్శించుకోనినారు. వారికి ఆలయ అర్చకులు శ్రీ అమ్మవారి చిత్ర పటము, ప్రసాదములు అందజేసి, దుస్సాలువాతో సత్కరించినారు.ది.07.09.2025 ఆదివారము చంద్ర గ్రహణం కారణముగా మధ్యాహ్నం గం.12.30 ని.ల నుండి దర్శనము నిలిపివేయబడును.

**భక్తులకు విజ్ఞప్తి:**
కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ది.07.09.2025 ఆదివారము పౌర్ణమి రోజున ఉదయము గం.9.00 లకు చండీ హెూమం జరుగును. మధ్యాహ్నం గం.12.30 ని. ల నుండి చంద్ర గ్రహణము కారణముగా శ్రీ అమ్మవారి దర్శనము నిలిపివేయబడును, భక్తులు గమనించి సహకరించవల సిందిగా కోరుచున్నాము మరుసటిరోజు అనగా 08.09.2025 సోమ వారం విడుపు స్నానం, శ్రీ అమ్మవార్లకు ఏకాంత అర్చనలు పూజా కార్యక్రమం అనంతరం ఉదయం గం.9.00 లకు పునః దర్శనము



కల్పించబడును, కావున భక్తులు గమనించవలసినదిగా కోరడమైనదని దేవస్థానము కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపినారు.

## జంగారెడ్డిగూడెంలో వామపక్షాల ధర్నా..!



**జంగారెడ్డిగూడెం ( మీ వార్త విలేఖరి) సెప్టెంబర్ 6** తహశీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం వామపక్షాల నాయకులు ధర్నా చేశారు నేత సాలి రాజశేఖర్ మాట్లాడుతూ అమెరికా ప్రభుత్వం భారత ఎగుమతులపై అదనంగా 50% పన్నులు విధించడం దుర్మార్గం అన్నారు రాష్ట్రంలో ఆక్వా రంగం తీవ్రంగా దెబ్బతింటుంద న్నారు రొయ్యలు చేపలు 40 శాతం ఎగుమతులు మన రాష్ట్రం నుంచి అమెరికాకు వెళ్తున్నాయన్నారు అలాంటిది మన దేశాన్ని ఈ ఈ రాష్ట్రం ని ఈ విధంగా చేయుట మంచి పద్ధతి కాదు అని ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించాలి తెలిపారు

## పోసినవారిపాలెంలో జాతీయ పోషకాహార వారోత్సవాల్లో భాగంగా ఈరోజు



**(గూడూరు మీ వార్త విలేఖరి సెప్టెంబర్ 6)** గూడూరు మండలం పోసినవారిపాలెం గ్రామ పరిధిలో యాంటీ నేటల్, పోస్ట్ నేటల్ తల్లిలందరికీ పోషక ఆహారంలి గురించి, అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం సి హెచ్ ఓ శోభన, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొని పోషకాహారం గురించి హెల్త్ ఎడ్యుకేషన్ చేయడం జరిగినది ఈ వారోత్సవాలు 1. 9. 2025 నుండి 7. 9. 2025 వరకు జరిగినవి.

## రహదారి నిర్మించండి బీజేపీ నాయకురాలు.



**జంగారెడ్డిగూడెం (మీ వార్త విలేఖరి) సెప్టెంబర్ 6** రెండు నియోజకవర్గాలను కలిపే జంగారెడ్డిగూడెం బుట్టాయగూడెం మండలాల మధ్య రహదారిని వెంటనే నిర్మించాలని బీ జే పీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పీచుపాటి రామలక్ష్మి కోరారు శనివారం జంగారెడ్డిగూడెంలో ఆమె మాట్లాడారు గిరిజన గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు బుట్టాయగూడెం నుంచి జంగారెడ్డిగూడెం రావాలంటే నరకయాతన పడాల్సి వస్తుంది అని ఈ మార్గన తిరిగే ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి ఈ సమస్యకు మార్గం చూపాలని ఏ ప్రమాదం జరగకుండా దీనిపై పాలకులు స్పందించాలని కోరారు

## అమ్మవారి ఆశీస్సులతో వాడ వాడల శరన్నవరాత్రి మహెూత్సవాలు వైభవంగా జరగాలి:

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**(గుడివాడ మీ వార్త విలేఖరి సెప్టెంబర్ 6)**శ్రీ భీమేశ్వర దేవాలయంలో జరగనున్న.. శ్రీదేవి శరన్నవరాత్ర మహెూత్సవాల... ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే గుడివాడ లో అమ్మలు గన్న అమ్మ జగన్మాత ఆశీస్సులతో వాడ వాడల శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు.. వైభవోపేతంగా జరగాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో... గుడివాడలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవాలయంలో జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహెూత్సవాల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే రాము శనివారం ఉదయం ఆవిష్కరించారు. అనంతరం వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనాలను అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయంలో జరగనున్న నవరాత్రి మహెూత్సవాల ఏర్పాట్లను... ఈవో కందుల గోపాలరావు ఎమ్మెల్యేకు రాముకు వివరించారు. ఉత్సవ ఏర్పాట్లకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము చెప్పారు.గుడులకు నిలయమైన గుడివాడ వైభవాన్ని పెంపొందించేలా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తాను అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. అమ్మవారి ఆశీస్సులతో వాడ వాడల శ్రీదేవి శరన్నవరాత్ర మహెూత్సవాలు వైభవంగా జరగాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, వేద పండితులు, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్‌గా

# ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి





**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**


**నవంబర్ నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి**

**ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం :** ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. మంత్రి, అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం విచారణలో తొలి అడుగు

# హైదరాబాద్‌కు సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్!



**హైదరాబాద్ :** కాళేశ్వరం అవినీతి అంశంపై మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ మేరకు సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ హైదరాబాద్ కు వచ్చారు.కోఠీలోని సీబీఐ బ్రాంచ్ ఆఫీసులో అధికారులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికపై విచారణ నేపథ్యంలో ఆయన ఆకస్మికంగా హైదరాబాద్‌కు ప్రధాన్యతను సంతరించుకుంది. కాగా, కాళేశ్వరంపై కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిన విషయం విదితమే. ఎన్డి ఎస్ఏ, రిపోర్ట్ ఆధారంగా జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన కాళేశ్వరం నివేదికపై సీబీఐ ఎంక్వైరీ చేయాలని విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం కార్పొరేషన్, అంతరాష్ట్ర అంశాలపై విచారించాలని ప్రతిపాదన లు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయంపై విచారించాలని లేఖలో ప్రస్తావించారు. అదేవిధంగా కాళేశ్వరంలో భారీగా అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టుల డిజైన్, క్వాలిటీ, లోపాల వల్లే నిర్మాణ వైఫల్యమని ఎన్ డి ఎస్ఏ, రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ప్రజాప్రతినిధుతో పాటు ప్రాజెక్టులలో భాగస్వాములైన కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రైవేట్ కంపెనీలపై విచారణ జరపాలని సీబీఐకి రాసిన లేఖలో తెలంగాణ సర్కార్ కోరింది.

**ఎవరీ ప్రవీణ్ సూద్**

ప్రవీణ్ సూద్ కర్ణాటక కేడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈయన కర్ణాటక డైరెక్టర్ జనరల్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్. . ప్రవీణ్ సూద్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సిబిఐ, కు కొత్త డైరెక్టర్‌గా నియమితులై 25 మే 2023న బాధ్యతలు స్వీకరించారు. మరో రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు. సుబోధ్ జైస్వాల్ తర్వాత దేశంలో అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ సూద్ కావడం విశేషం.ఫస్ట్ అటెంప్ట్‌లోనే సివిల్స్ సాధించి..ప్రవీణ్ సూద్ 1964లో హిమాచల్ ప్రదేశ్‌లో జన్మించారు. ఆయన తండ్రి, దివంగత ఓం ప్రకాష్ సూద్ ఢిల్లీలో ఓ ప్రభుత్వ గుమాస్తా పనిచేసేవారు. ఆయన తల్లి దివంగత కమలేష్ సూద్, ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు. ప్రవీణ్ పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఐఐటీ జేఈఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. అనంతరం ఐఐటీ ఢిల్లీలో సీటు సంపాదించి అక్కడే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఫస్ట్ అటెంప్ట్‌లోనే ప్రవీణ్ సూద్ యూపీఎస్సీ సివిల్స్, పరీక్షలో ర్యాంక్ సాధించారు. 1989లో మైసూరులో తొలి పోస్టింగ్ పొందారు. అక్కడ ఆయన వినూత్నమైన, నిజాయితీ గల పోలీసు అధికారిగా పేరు పొందాడు.వివిధ హోదాల్లో:ప్రవీణ్ సూద్ 1999లో మారిషస్ ప్రభుత్వానికి పోలీసు సలహాదారుగా మూడేళ్లు అక్కడే విధులు నిర్వర్తించారు. ఆ తరువాత మైసూర్ పోలీస్ కమిషనర్ 2004 నుంచి 2007 వరకు పనిచేశారు. 2008, 2011లో బెంగళూరు కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కంప్యూటర్ వింగ్‌కు అధిపతిగా ఉన్నారు. అదేవిధంగా 2013 నుండి 2014 వరకు కర్ణాటక రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగారు. అనంతరం కర్ణాటక హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేసిన అనుభవం ప్రవీన్ సూద్ సొంతం.

## రంగధాముని చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు వినాయక నిమజ్జనాలు జరుగుతున్న రంగధాముని చెరువును పరిశీలించారు. నవరాత్రులు పూజలు అందుకున్న గణనాధులు గంగమ్మ గుడి కి చేరుతున్న సందర్భంగా ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు నిమజ్జనం అయిన వినాయకుల తొలగింపు తో పాటు వ్యర్థాలను తీసివేస్తున్న జిహెచ్ఎంసి సిబ్బందిని ప్రశంసించారు. ఈరోజు సుమారు 5 వేలకు పైగా వినాయక నిమజ్జలాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా ముగిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు

# ఈసారి రికార్డు ధర పలికిన అత్తాపూర్ గణేష్ లడ్డు



.అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" గణేశ్ లడ్డు ప్రసాదం ఈసారి రికార్డు ధర పలికింది.. లడ్డూని గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. వేలం పాటలో గత రికార్డ్ ని బీట్ చేస్తూ రూ.12 లక్షల 51000 రూపాయలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది కంటే.. ఈసారి రూ.1 లక్ష 35000 రూపాయలు అదనంగా వేలంలో లడ్డూ ధర పలికింది. అత్తాపూర్ లో లడ్డూ వేలంలో ఇదే రికార్డ్. అత్తాపూర్ లడ్డూ ప్రసాదం వేలం హోరాహోరీగా సాగింది. అత్తాపూర్ గణేశుడితో పాటు పది రోజులు భక్తులతో పూజలను అందుకున్న లడ్డూ రికార్డ్ ధర పలికింది. అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" కమిటీ గణేష్ సభ్యులు, నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపారు. లడ్డూ ప్రసాదం దక్కించుకునేందుకు చివరి వరకు పోటీ పడ్డారు. నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో లడ్డూ చివరకు రూ.12 లక్షల 51000 రూపాయలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి అత్తాపూర్ లడ్డూ స్వామివారి ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు.. దాదాపు 50 మంది సభ్యులు వేలంపాటలో పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్ రాంబాబుకు అభినందన



**ఆలమూరు, సెప్టెంబర్ 06 (మీ వార్తా ప్రతినిధి):-** మండల కేంద్రంలోని జనార్ధన స్వామి ఆలయ నూతన పాలకవర్గ అధ్యక్షునిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బైరిశెట్టి రాంబాబును శనివారం ఆలయానికి ఎన్నారై రాయుడు వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు సలాది జయప్రకాష్ నారాయణ, చెముడులంక నేతాజీ స్కూల్ అధినేత తుమ్మ శ్రీనివాసరావులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. దీంతో రాంబాబు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## జూనియర్ కాలేజ్ ను సందర్శించిన ఎంపీడీవో



**ఆలమూరు,సెప్టెంబర్ 06 (మీ వార్తా ప్రతినిధి)** మండలంలోని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ను ఎంపీడీవో ఏ రాజు శనివారం సందర్శించారు. అలాగే కాలేజ్ ఆవరణలో పరిశుభ్రతలో భాగంగా చెత్త, నీటి కుంటలు వంటి వాటిపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలేజ్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారన్నారు. వాటి అభివృద్ధి పనులను, కాలేజ్ ఆవరణలను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. అలాగే ప్రిన్సిపల్ సురేష్ రెడ్డికి ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న నేపథ్యంలో ఆయన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నేతలు సలాది నాగేశ్వరరావు, గారపాటి త్రిమూర్తులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలపై భారం పడకుండా జీఎస్టీని తగ్గించిన ప్రధాని నరేంద్రమోదీ

**-మంథనిలో మోడీ చిత్రపటానికి బిజెపి నాయకుల పాలాభిషేకం**



**మంథని :** పేదలపై భారం పడకుండా నరేంద్రమోదీ జీఎస్టీని తగ్గించారని దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు లాభం చేకూరుతుందని మంథని బిజెపి నాయకులు అన్నారు.శనివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంథని పట్టణ బిజెపి నాయకులు మంథని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సంయుక్త నిర్ణయం మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మన దేశ పేద ప్రజల నిత్యవసర వస్తువులపై 28 శాతం నుంచి జీరో పర్సెంట్ వరకు వస్తువులపై జిఎస్టి తగ్గించి చరిత్రలో నిలిచారన్నారు. దేశ ప్రజలు సురక్షితంగా సుభిక్షంగా ఉండాలంటే బిజెపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. పేద ప్రజలపై జిఎస్టి సుంకాన్ని తగ్గించిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మంథని నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.పేద ప్రజలపై వివిధ టాక్స్ ల పేరుతో ప్రజలను పట్టి పీడిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంలోని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేదలకు మరింత చౌకగా నిత్యవసర వస్తువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, రేపాక శంకర్, ఎడ్ల సాగర్, బూడిద తిరుపతి, గుడ్ల గురువేష్, నారమల్ల కృష్ణ, వేల్పుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనోత్సవాలు భేష్...

**జిల్లా కలెక్టర్, కమిషనర్లకు అభినందనలు**

**శానిటేషన్ సిబ్బంది నుండి కరెంట్ సిబ్బంది వరకు అంతా బాగా పనిచేశారు**

**ప్రసాదాల వితరణ సంస్థల సేవలు అభినందనీయం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ :** గణేశ్ నిమజ్జన ఉత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేరుపేరునా క్రుతజ&ఝుతలు తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు పాటుపడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ సహా పోలీస్, మున్సిపల్, శానిటేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ సహా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందువులంతా ఒకే వేదికపై వచ్చి ధార్మిక వాతావరణంలో నిమజ్జనోత్సవాలను జరుపుకోడం చాలా సంతోషంగా ఉందన్నారు.





## పుష్పరాజ్‌ను ఫాలో అవుతున్న పృథ్వీరాజ్ సుకుమారన్.. ఇంతకీ విలాయత్ బుద్ధ టీజర్ చూశారా..?

తెలుగు ప్రేక్షకులను పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ గోట్, సలార్ సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నాడు. ప్రస్తుతం జక్కన్న, మహేశ్‌బాబు కాంబోలో వస్తున్న ఎస్ఎస్ఎంబీ 29లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. మాతృభాష మలయాళంతో పాటు ఇతర భాషల సినిమాలు చేస్తున్నప్పుడు కథల ఎంపికలో ఆచితూచి ముందుకెళ్తుంటాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్ర ప్రేక్షకులపై బలమైన ప్రభావం చూపించేలా ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కాగా ఇప్పుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తోన్న మలయాళ థ్రిల్లర్ ప్రాజెక్ట్ విలాయత్ బుధ విడుదలకు ముస్తాబవుతోంది. తెలుగుతోపాటు పాన్ ఇండియా భాషల్లో టీజర్ విడుదలైంది. అయితే ఈ టీజర్ చూస్తే సినిమాలో చాలా సన్నివేశాలు అల్లు అర్జున నటించిన పుష్ప సినిమాను గుర్తు తెచ్చేలా ఉన్నాయి. టీజర్ కట్ చేసిన తీరు చూస్తే ఫస్ట్ ఫ్రేమ్ నుంచి చివరి షాట్ వరకు చాలా సన్నివేశాలు పుష్ప మూవీని ప్రతిబింబించేలా ఉండటం చూడొచ్చు. అంతేకాదు టీజర్‌లో నువ్వేమైనా పుష్ప అనుకుంటున్నవా రా.. అని పోలీసాఫీసర్ అంటుంటే.. నో తను ఇంటర్‌నేషనల్.. మనం లోకల్ అని అంటున్నాడు పృథ్వీరాజ్ సుకుమారన్. 2020లో మలయాళం రైటర్ జీఆర్ ఇందుగోపన్ విలాయత్ బుద్ధ అనే (మలయాళం) నవలను లాంచ్ చేశారు. ఈ నవల ఆధారంగా విలాయత్ బుద్ధ వస్తోంది. ఈ నవలకు సూపర్ క్రేజ్ రావడంతో పెద్ద సంఖ్యలో అమ్ముడైంది. ఓ స్కూల్ టీచర్ తన ఇంటి ప్రాంగణంలో అరుదైన గంధపు చెట్లను రహస్యంగా పెంచుతుంటాడు. అయితే ఓ స్మగ్లర్ కన్ను స్కూల్ టీచర్ పెంచుతున్న గంధపు చెట్లపై పడుతుంది. అయితే ఆ స్మగ్లర్ సదరు స్కూల్ టీచర్ దగ్గర చదువుకున్న మాజీ విద్యార్థి కావడం కథలో ట్విస్ట్. ఇద్దరి మధ్య ఘర్షణ కాస్తా ఊరికి.. అక్కడి నుండి మాఫియా కనెక్ట్ అయే క్రమంలో ఎలాంటి పరిణాలు చోటుచేసుకున్నాయనేది స్టోరీ. కథ, థీమ్ వేరే అయిప్పటికీ మొత్తానికి విలాయత్ బుద్ధ టీజర్‌ను గమనిస్తే మాత్రం చాలా సీన్లు పుష్ప ఫ్రాంచైజీని గుర్తుకు తెస్తాయి. మరి పృథ్వీరాజ్ సుకుమారన్ పుష్పరాజ్‌ను ఫాలో అయి పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టాలని ప్లాన్ చేశాడా..? ఏంటీ విజువల్స్ చూసిన వాళ్లు అనుకుంటున్నారు.

## బిగ్‌బాస్ 9లో నాగదుర్గ క్లారిటీ ఇచ్చిన ఫోక్ డ్యాన్సర్




తిన్నాతిరం పడతలే, ఎర్ర ఎర్ర రుమాల్ కట్టి, దారిపొంటత్తుండు, నా పేరే ఎల్లమ్మ.. వంటి పాటలతో యూట్యూబ్‌లో సెన్సేషన్ అయింది ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ నాలుగేండ్ల వయసులోనే కూచిపూడి నేర్చుకుంది. పద్నాలుండేగ్ల వయసులో పేరిణి నాట్యం నేర్చుకుంది. నృత్యకారిణిగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన ఆమె నల్గొండలో నాగదుర్గ నృత్యాలయం కూడా స్థాపించింది. లాక్‌డౌన్‌లో ఆమె నటించిన తిన్నాతిరం పడతలే.. పాట వంద మిలియన్ల వ్యూస్ సాధించింది.

**ఫోక్ సాంగ్స్ క్వీన్**

ఆ పాటతో ఆమెకు అవకాశాలు కుప్పలుతెప్పలుగా వచ్చాయి. ఎన్నో యూట్యూబ్ సాంగ్స్‌లో అందంగా స్టెప్పులేసింది. నాని హీరోగా నటించిన శ్యామ్ సింగరాయ్‌లో నటించే ఛాన్స్ వచ్చిందట! అలాగే అశోకవనంలో అర్జున కల్యాణం మూవీలో హీరోయిన్‌గా అడిగారట! కానీ ఆ అవకాశాలను తిరస్కరించిన నాగదుర్గ.. నటన అంటే ఇష్టమే కానీ నాట్యంలో డాక్టరేట్ సాధించాలనేది నా కల అని చెప్పుకొచ్చింది. పీహెచ్‌డీ పట్టా చేతికొచ్చాకే సినిమాల గురించి ఆలోచిస్తానన్న ఈమె కలివి వనం అనే ఒకే ఒక్క సినిమాలో మాత్రం నటిచింది.

**బిగ్‌బాస్‌పై ఆసక్తి లేదు**

ఇంతలో నాగదుర్గ తెలుగు బిగ్‌బాస్ తొమ్మిదో సీజన్‌లో పాల్గొననుందని ప్రచారం జోరందుకుంది. ఈ ప్రచారంపై నాగదుర్గ స్పందించింది. తాను బిగ్‌బాస్ 9వ సీజన్‌కు వెళ్లడం లేదని క్లారిటీ ఇచ్చింది. ఈ షోకి వెళ్లాలన్న ఆసక్తి తనకు ఏమాత్రం లేదని తెలిపింది. కాబట్టి ఈ ప్రచారానికి ఇంతటితో ఫుల్‌స్టాప్ పెట్టమని కోరింది. అయితే త్వరలోనే ఓ పెద్ద అప్‌డేట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది.



## నాగ చైతన్య క్లాప్.. కొత్త సినిమాను ప్రారంభించిన అల్లరి నరేష్




ఒకవైపు ఆల్కాహాల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరో కొత్త సినిమాను ప్రారంభించాడు అల్లరి నటుడు నరేష్. తన కెరీర్‌లో 65వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ నేడు పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ చిత్రం పౌరాణిక హాస్యభరిత కథాంశంతో రూపొందుతున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకాగా.. యువ నటుడు అక్కినేని నాగ చైతన్య క్లాప్ కొట్టాడు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. తొలి షాట్‌కి దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, విజయ్ కుమార్, మరియు రామ్ అబ్బరాజు స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి చంద్రమోహన్ సి దర్శకుడు కాగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండ మరియు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై లెమన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా చైతన్ భరద్వాజ్, ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం.

## మళ్లీ తెలుగు డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు సిద్ధమైన ధనుష్.. హ్యాట్రిక్ కోసం ప్లానింగ్

తెలుగు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో అద్భుత విజయాలు సాధిస్తుండడంతో ఇప్పుడు అందరి దృష్టి టాలీవుడ్‌పైనే ఉంది. బాహుబలి, ఆర్ఆర్ఆర్, పుష్ప వంటి బ్లాక్‌బస్టర్ల ప్రభావంతో ఇతర భాషల హీరోలు కూడా తెలుగులో అవకాశాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ "మహానటి", "సీతారామం", "లక్కీ భాస్కర్" సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యాడు..ఇప్పుడు అదే బాటలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కూడా తెలుగు దర్శకులతో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. వెంకీ అట్లూరి డైరెక్షన్‌లో వచ్చిన 'సార్' మూవీ మంచి హిట్‌గా నిలవగా, ఇటీవల శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన 'కుబేర' చిత్రంతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం తమిళంలో తన దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' అనే సినిమాను రూపొందిస్తూనే, మరోవైపు కొత్త తెలుగు ప్రాజెక్ట్‌కు కూడా సైన్ చేసినట్టు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. 2018లో 'నీదీ నాదీ ఒకే కథ' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన వేణు ఊడుగుల, 2022లో 'విరాట పర్వం' ద్వారా విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. అయితే ఆ చిత్రం కమర్షియల్‌గా పెద్ద విజయం సాధించకపోయినా, వేణుకు మంచి డైరెక్టర్‌గా గుర్తింపు దక్కింది. మూడేళ్ల తర్వాత అతను మళ్లీ డైరెక్షన్ చేసేందుకు రెడీ అయ్యాడు. తాజాగా వేణు ఊడుగుల ఓ పవర్‌ఫుల్ కథతో మళ్లీ తెరపైకి వచ్చాడట. ఈ కథను కోలీవుడ్ స్టార్ ధనుష్‌కు వినిపించగా, ఆయన కథ విని వెంటనే ఓకే చెప్పినట్టు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌ను యూవీ క్రియేషన్స్ నిర్మించనున్నట్లు ఫిలింనగర్‌లో చర్చ నడుస్తోంది. అన్ని అనుకున్నట్లుగా సాగితే, ఈ చిత్రం గురించి త్వరలోనే అధికారిక ప్రకటన రావొచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఈటీవీ విన్‌తో కలిసి 'రాజు వెడ్స్ రాంబాబు' అనే చిత్రాన్ని నిర్మించిన వేణు, మళ్లీ డైరెక్ట్ చేయనున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'సార్', 'కుబేర' చిత్రాలతో ఇప్పటికే రెండు విజయాలను అందుకున్న ధనుష్, ఇప్పుడు వేణు ఊడుగుల దర్శకత్వంలో రూపొందబోయే ఈ కొత్త చిత్రంతో తెలుగులో హ్యాట్రిక్ హిట్ సాధించాలనే ఉద్దేశంతో ఉన్నాడని టాక్. ధనుష్ ఎలాంటి పాత్రలో కనిపించనున్నాడన్నది ప్రస్తుతం ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతోంది. ఇదిలా ఉండగా, ఇటీవల బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ డేటింగ్‌లో ఉన్నాడని వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే.




## 'ప్రొద్దుటూరు దసరా' ఎంగేజింగ్‌గా ఉంది: దర్శకుడు కరుణ కుమార్

'ఓ ఘటన లేదా, వ్యక్తికి సంబంధించిన విషయాల్ని, నిజాల్ని చూపించే డాక్యుమెంటరీస్ ఉంటాయి. ఓ సరైన డాక్యుమెంటరీకి సినిమా కంటే పెద్ద రీచ్ ఉంటుంది. డాక్యుమెంటరీ అంటే ఎంగేజింగ్‌గా ఉండదని అంతా అనుకుంటారు. కానీ 'ప్రొద్దుటూరు దసరా' ఎంతో ఎంగేజింగ్‌గా, అద్భుతంగా అనిపించింది' అన్నారు దర్శకుడు కరుణ కుమార్. బాల్కనీ ఒరిజినల్స్, బుశెట్టి జువెల్లర్స్ సమర్పణలో ప్రేమ్ కుమార్ వలపల నిర్మాతగా తీసిన డాక్యుమెంటరీ 'ప్రొద్దుటూరు దసరా'. మురళీ కృష్ణ తుమ్మ ఈ డాక్యుమెంటరీని తెరకెక్కించారు. ఈ డాక్యుమెంటరీని శుక్రవారం (సెప్టెంబర్ 5) నాడు ప్రదర్శించారు. ఈ ప్రత్యేక ప్రదర్శనకు కరుణ కుమార్, విప్లవ్, మహేష్ విట్టా, ఉదయ్ గుర్రాల ముఖ్య అతిథులుగా విచ్చేశారు. డాక్యుమెంటరీ స్క్రీనింగ్ అనంతరం.. ఈ సందర్భంగా దర్శకుడు కరుణ కుమార్ మాట్లాడుతూ .. డాక్యుమెంటరీ అంటే ఇలానే తీయాలి అనే నియమాల్ని బద్దలు కొడుతూ. ప్రొద్దుటూరు దసరా'ని అద్భుతంగా తెరకెక్కించారు. యశ్వంత్ నాగ్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఆర్ఆర్, పాట విన్నా కూడా గూస్ బంప్స్ వచ్చాయి. ఏఐని వాడుకుని గొప్పగా చూపించారు. ఇంటర్నేషనల్ వైడ్‌గా డాక్యుమెంటరీలను ఎన్నో ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శిస్తుంటారు. డాక్యుమెంటరీ అనేది దృశ్యరూపంలో ఉండే చరిత్ర. 'ప్రొద్దుటూరు దసరా'ని అద్భుతంగా తీసిన ప్రతీ ఒక్కరికీ కంగ్రాట్స్' అని అన్నారు. నిర్మాత ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ... ఇప్పటి వరకు మా ఏరియా అంటే వయలెన్స్ మాత్రమే ఉంటుందని అంతా అనుకుంటూ ఉన్నారు. కానీ ఇప్పుడు మా మూలాల్లోని కథల్ని చూపిస్తాను. యశ్వంత్ మ్యూజిక్, నిఖిల్ కెమెరా వర్క్ గొప్పగా వచ్చింది. ఈ డాక్యుమెంటరీకి సహకరించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512